
## వినాయకుడి మండపం వద్ద రగడ

నల్గొండలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల వేదిక వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. నల్గొండ పాతబస్తీలోని ఒకటో నంబర్ వినాయకుడి మండపం వద్ద మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రసంగిస్తుండగా, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అడ్డుకున్నారు. పవిత్రమైన పండుగ వేదికపై మంత్రి రాజకీయ ప్రసంగాలు చేయడం ఏమిటని కోమటిరెడ్డిపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు


# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక



సూర్యాపేట | శనివారం | 06-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:171 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## రాష్ట్రంలో పెట్టుబడులకు సహకరించాలి

- హస్తినలో ప్రధాని మోదీ తో మంత్రి నారా లోకేష్ సమావేశం
- ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు చేయూతనివ్వాలని వినతి
- విద్యా రంగ సంస్కరణలకు మార్గనిర్దేశం చేయాలని కోరిక
- రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహకారం ఇస్తామని ప్రధాని హామీ
- సెమీ కండక్టర్ యూనిట్ మంజూరుకు ప్రధానికి కృతజ్ఞతలు

సెప్టెంబర్05,(నిజం చెప్పుతాం)
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం కోరే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు హస్తినలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, రాష్ట్రంలోకి భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు కేంద్రం అండగా నిలవాలని లోకేశ్ ప్రధానిని కోరారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కొత్త పరిశ్రమల స్థాపనకు చేయూత ఇవ్వాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు.


## తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి

- విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నాం



- నేనూ సర్కార్ స్కూల్ లో చదువుకునే సీఎం అయిన
- టీచర్లు బాగా పనిచేస్తే.. రెండోసారి సీఎం అవుతా
- నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటున్నా
- మాదాపూర్ శిల్పకళావేదికలో గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్05 ,(నిజం చెప్పుతాం)
విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మాదాపూర్ శిల్పకళావేదికలో గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నానని సీఎం వివరించారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాలని చెప్పారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రతిగ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులేే అన్నారు. ఆనాడు జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారని చెప్పారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలు ఏ విధంగా పరిష్కరించుకున్నారు? అని ముఖ్యమంత్రి పశ్నించారు. విద్యార్థులకు గత ప్రభుత్వం సరైన ఆహారం అందించలేదని ఆయన ఆరోపించారు. విద్యారంగంను గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని ధ్వజమెత్తారు. కొత్త నియామకాలను గత ప్రభుత్వం నియామించలేదని విమర్శించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా వర్సిటీ మూతపడే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ఈ స్థాయికి వచ్చానని వివరించారు. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా.. అందులో సీఎం పాల్గొన్నారా? అని ప్రశ్నించారు.



కేంద్ర హెూంమంత్రి అమిత్ షా హైదరాబాద్

## పర్యటన రద్దు

- ముందుగా ఖరారైన షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్ పర్యటన
- ఆకస్మికంగా పర్యటనను రద్దు చేసుకున్న హెూంమంత్రి
- ఉపరాష్ట్రపతి ఎన్నిక, ఎంపీలతో భేటీ కారణంగా వాయిదా

న్యూఢిల్లీ,సెప్టెంబర్05,(నిజం చెప్పుతాం)
కేంద్ర హెూంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దయింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆయన ఈ నెల 6న నగరానికి రావాల్సి ఉండగా, కొన్ని అత్యవసర కార్యక్రమాల కారణంగా ఈ పర్యటన వాయిదా పడినట్లు సమాచారం. ఉపరాష్ట్రపతి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయన పార్లమెంటు సభ్యులతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దయినట్టు తెలుస్తోంది. ఇదివరకే అమిత్ షా పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ వెలువడినప్పటికీ, చివరి క్షణంలో ఈ మార్పు చోటుచేసుకుంది. ఆయన రాక కోసం ఎదురుచూస్తున్న స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలకు ఇది నిరాశ కలిగించింది.

## సోనియాగాంధీకి కొత్త చిక్కులు


- సోనియా గాంధీ ఓటరు నమోదుపై ఢిల్లీ కోర్టులో నేరారోపణ ఫిర్యాదు
- పౌరసత్వం పొందకముందే ఓటరు జాబితాలో పేరు చేర్చారని ఆరోపణ
- 1983లో పౌరసత్వం, 1980లోనే ఓటరుగా నమోదు అయ్యారని పిటిషన్



న్యూఢిల్లీ,సెప్టెంబర్05,(నిజం చెప్పుతాం)
ఓటరు నమోదు వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తాజాగా న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. ఆమెకు భారత పౌరసత్వం అధికారికంగా లభించడానికి మూడేళ్ల ముందే, అంటే 1980లోనే ఆమె పేరు ఓటరు జాబితాలో చేరిందంటూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఒక నేరారోపణ ఫిర్యాదు దాఖలైంది. ఇందుకోసం నకిలీ పత్రాలను ఉపయోగించి ఉంటారని, ఇది శిక్షార్హమైన నేరమని పిటిషనర్ ఆరోపించారు.

## ముంబైలో హైఅలర్ట్...


మానవ బాంబుల పేరుతో బెదిరింపులు..



సెప్టెంబర్05,(నిజం చెప్పుతాం)
దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తీవ్ర కలకలం రేగింది. నగరానికి మానవ బాంబులను పంపించామని, భారీ పేలుళ్లతో ముంబైని కుదిపేస్తామని దుండగులు బెదిరింపు మెయిల్ పంపించారు. 'లష్కర్ ఏ జిహాదీ' అనే ఖాతా నుంచి ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ కు ఈ సందేశం వచ్చింది.

## ఆధారాలుంటే బయటపెట్టాలి

ఆధారాలు చూపండి, లేదంటే చర్యలు తప్పవు: వైసీపీకి అనిత హెచ్చరిక



అమరావతి,సెప్టెంబర్05,(నిజం చెప్పుతాం)
ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా వైసీపీ విష ప్రచారం చేస్తోందని, ఇలాగే కొనసాగితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా హెచ్చరించారు. వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు ఏవైనా ఆధారాలు ఉంటే వాటిని బయటపెట్టాలని ఆమె సవాల్ విసిరారు.

ఖైరతాబాద్ గణపతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ప్రత్యేక పూజలు

హైదరాబాద్ మత సామరస్యానికి ప్రతీక...

- దేశంలో ఎక్కడా లేనివిధంగా మండపాలకు ఉచిత కరెంట్ అందిస్తున్నామన్న ముఖ్యమంత్రి
- 71 ఏళ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీకి అభినందనలు
- శనివారం జరగనున్న నిమజ్జనానికి ప్రభుత్వం భారీ ఏర్పాట్లు



హైదరాబాద్,సెప్టెంబర్05,(నిజం చెప్పుతాం)
గణేశ్ నిమజ్జనానికి ఒకరోజు ముందు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ బడా గణేశ్ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఖైరతాబాద్ గణపతి ఉత్సవాలు 71 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఉత్సవ కమిటీని ఆయన అభినందించారు. తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోందని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ, ఏ నగరంలోనూ ఇలాంటి సౌకర్యం కల్పించలేదని ఆయన పేర్కొన్నారు.

యూరియా కొరతపై ప్రశ్నించడమే

## నేరమా?



ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా

హైదరాబాద్,సెప్టెంబర్05,(నిజం చెప్పుతాం)
రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. యూరియా గురించి ప్రశ్నిస్తున్న వారిని వేధిస్తున్నారని మండిపడ్డారు. యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా? అని అడిగారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో యూరియా కొరతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతు లక్ష్మణ్ యాదవ్ నిలదీశాడని పోలీసులు ఇంటికి వెళ్లి వేధింపులకు గురిచేశారని దుయ్యబట్టారు.

## గ్రామీణ ఆరోగ్యానికి పెద్దపీట..

- 2309 విలేజ్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం ఆమోదం..



అమరావతి,సెప్టెంబర్05,(నిజం చెప్పుతాం)
ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,309 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల (ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు) నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద రూ.217.10 కోట్ల నిధులను విడుదల చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. వీటికి అదనంగా, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం కింద మరో 696 కొత్త భవనాల నిర్మాణానికి కూడా అనుమతి లభించింది.

## ఏపీలో మళ్లీ పెరగనున్న ఎండలు

- రాష్ట్రంలో మళ్లీ పెరగనున్న వేడి, ఉక్కపోత
- కోస్తాంధ్రలో 10వ తేదీ వరకు అధిక ఉష్ణోగ్రతలు
- సాధారణం కంటే 5 డిగ్రీల వరకు పెరిగే అవకాశం

అమరావతి,సెప్టెంబర్05,(నిజం చెప్పుతాం)
ఏపీ ప్రజలకు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) కీలక హెచ్చరిక జారీ చేసింది. రాబోయే కొన్ని రోజుల పాటు వేడి, ఉక్కపోత తీవ్రత గణనీయంగా పెరగనుందని స్పష్టం చేసింది. ముఖ్యంగా కోస్తాంధ్ర ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# యూరియా కోసం క్యూలో రైతుల పడిగాపులు

**- ప్రభుత్వం ముందస్తు చూపు లేకపోవడం వలనే యూరియా అవస్థలు**
**- బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్**



అడవిదేవులపల్లి:సెప్టెంబర్ 05(నిజం న్యూస్)ఎన్ డి సి ఎం ఎస్ గోదం దగ్గర యూరియా కోసం రైతులు క్యూలో గంటల తరబడి నిలబడలేక చెప్పులను పెట్టి పడిగాపులు కాస్తున్నారని,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్ ఆవేదన వ్యక్తం చెందారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకపోవడం వలన గత కొన్ని రోజులుగా మండల వ్యాప్తంగా యూరియా కొరత ఉండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు.తిండి,తిప్పలు లేకుండా రాత్రి మూడు గంటల నుండి క్యూలైన్ లో రోజు మొత్తం నిలబడ్డ యూరియా దొరకని పరిస్థితి ఏర్పడిందని పొలాలు నాట్లు వేసి నెల రోజులు గడుస్తున్న యూరియా చల్లలేకపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు .ఒక మనిషికి ఒక బస్తా చొప్పున ఇచ్చేందుకే అతి కష్టంగా మారిందన్నారు .ఇలాగైతే రైతులు వ్యవసాయం చేయడం చాలా కష్టం అని అన్నారు గత ప్రభుత్వ హయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందుబాటులో ఉండేది అని ఇలాంటి పరిస్థితులు ఎప్పుడు కూడా చూడలేదని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని రైతులు పడే బాధలను చూసి వారికి యూరియా తొందరగా అందించవలసిందిగా కోరారు.

# ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం

**- బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్**

మోటకొండూరు: సెప్టెంబర్ 05(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మోటకొండూరు మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్,మండల కమిటీ ఆధ్వర్యంలో జి.ఎస్.టి స్లాబులు తగ్గించి నిత్యావసర సరుకులు ధరలు తగ్గించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ...శుక్రవారం రోజు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తండ కృష్ణ,చిర్ర రవీందర్,గాజుల బాలరాజు,అనంతల పాండు రంగారెడ్డి,బాల్ద నరసింహ,ఆలేటి నాగరాజు,భూమండ్ల సతీష్,బూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్,దేవరకొండ శివ శంకర్,జివిలికపల్లి



శ్రీను,రేగు ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం శక్తితో ఎదగాలి

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

చౌటుప్పల్,సెప్టెంబర్5(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు ఐతరాజు శివ నూతనంగా ఏర్పాటుచేసిన మద్రాస్ తాటి బెల్లం టి షాపు ప్రారంభ కార్యక్రమంలో శుక్రవారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ..యువత ఎవరిపై ఆధారపడకుండా,స్వయం శక్తితో ఎదగాలని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. తాటి బెల్లం టీ షాప్ నిర్వాహకులు ఐతరాజు శివను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,ధర్మోజి గూడెం గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జి కొయ్యడ సైదులు గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్,గ్రామ




శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ,మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య,మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి,వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఫౌడేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ...


తుర్కపల్లి, సెప్టెంబర్ 05(నిజం చెపుతాం) :దత్తాయపల్లి గ్రామానికి చెందిన దేవుని లక్ష్మయ్య కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల ఫౌండషన్ చైర్మన్ బీర్ల అనిత ఫౌండేషన్ తరపున 50 కిలోల బియ్యంను శుక్రవారం నాడు 5 వ రోజు సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్,దేవరుప్పల ఐలయ్య,దేవరుప్పల బాలయ్య,ధ్యానబోయిన బొందయ్య,వీసం రాజయ్య, కొండం వెంకటేష్ గౌడ్,కొడారి రామస్వామి యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు,గొప్ప కొండల్ రెడ్డి,ధ్యాన బోయిన నరేష్, ధ్యాన బోయిన ప్రవీణ్,గాజె ప్రవీణ్,నాయకులు,నల్ల రాజు, కోట జహంగీర్,కోట భాస్కర్,కోట



గణేష్,ధ్యానబోయిన ఉపేందర్,యాకూబ్,కృష్ణ,గాదె మల్లేశ్,పిట్టల జయరాములు, సూర బోయిన మల్లయ్య, నర్సింలు,గువ్వ ఆంజనేయులు,గుజ్జుక రామ చంద్రం,దేవుని శ్రీను,గుజ్జ రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద కోచింగ్ సెంటర్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

చౌటుప్పల్,సెప్టెంబర్5 (నిజం చెపుతాం):జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వివేకానంద కోచింగ్ సెంటర్ లో డైరెక్టర్ అనుముల శ్రీనివాస్ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు అందోజు నాగభూషణం మాట్లాడుతూ.. విద్యతో పాటు వివిధ విషయాలలో విద్యార్థులకు మార్గదర్శిగా ఉపాధ్యాయుని పాత్ర చాలా గొప్పదని,అటువంటి ఉపాధ్యాయునిగా ఉండడం ఉపాధ్యాయుల అదృష్టముగా భావిస్తానని ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుడు అందించే విద్యను అందుకొని గొప్ప పౌరులుగా ఎదగాలని,దేశానికి వివిధ రంగాలలో సేవలు అందించాలని అన్నారు.ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన జ్యోతిష్య పరిశోధకులు కూరెళ్ళ నరసింహాచారి మాట్లాడుతూ..గురువు ప్రస్తావన మరెవరితో పోల్చలేమని గురువు వలనే ప్రపంచంలోని సమస్త విషయాలు నేర్చుకోవడం తెలుసుకోవడం జరుగుతుందన్నారు.భగవంతుని గురించి కూడా గురువే తెలియజేస్తాడు.కాబట్టి మొదట మనం గురువుకే నమస్కరించుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా వివేకానంద కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులు టి.మానస,ఎమ్.నికిత,బి.గీత, పి.వెంకటాచారి,రాము లను విద్యార్థులు ఘనంగా సత్కరించారు.




# ట్రంప్ పిలిచాడు, కానీ నేనే వెళ్లలేదు: ఎలాన్ మస్క్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం టెక్ దిగ్గజాలతో సమావేశమైన విషయం విదితమే. ఈ సమావేశానికి ట్రంప్ మాజీ సహచరుడు, స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ హాజరు కాలేదు. దీనిపై మీడియాలో చర్చ జరుగుతుండటంతో మస్క్ తాజాగా స్పందించారు. ఆ సమావేశానికి ప్రెసిడెంట్ ట్రంప్ యంత్రాంగం నుంచి తనకు ఆహ్వానం అందిందని ఆయన పేర్కొన్నారు. అయితే, అనివార్య కారణాల వల్ల తాను వెళ్లలేకపోయానని వివరణ ఇచ్చారు. తనకు బదులుగా తన కంపెనీ నుంచి ఓ ప్రతినిధిని పంపించానని మస్క్ తెలిపారు.

# టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

ఆలేరు సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం) లయన్స్ ఇంటర్నేషనల్ బోడుప్పల్ డివిజన్ ఆధ్వర్యంలో టీచర్స్ డే సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన,ప్రస్తుతం గుండాల మండలం అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న వంగ వీర రఘుని ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డుతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బైరి విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ మా చిన్ననాటి మిత్రుడు వంగ వీర రఘు ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకోవడం మాకు ఎంతో గర్వకారణం అని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో కొలనుపాక మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం సిద్ధులు,నందా దీపం వెంకటేష్,నాగు శ్రీధర్ రావు,మారుపాక రాజిరెడ్డి,ఏమల్ల అరుణ,ధర్మ మంజుల,ఆకుల శ్రీలత,చిలుకూరి రవీందర్ రెడ్డి,నవ్వ శ్రీధర్




రావు,గంగిశెట్టి శ్రీనివాస్,కోకల శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.అలాగే స్నేహ యూత్ అసోసియేషన్ 1987%-%88 ఎస్ఎస్సి సభ్యులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

# ఆర్ జి 2 లో.. కామ్రేడ్ ఎం.కొమురయ్య 29వ వర్ధంతి

రామగుండం సెప్టెంబర్ 5, (నిజం న్యూస్) ఆర్ జి 2 ఎస్ %ఒ% డి సెక్షన్ లో..కామ్రేడ్ ఎం.కొమురయ్య 29వ, వర్ధంతి సందర్భంగా.. ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్ ఆదేశాల మేరకు,అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ బి.శాంసన్ ఆధ్వర్యంలో..రాజసాగర్ అధ్యక్షత వహిస్తూ,కొయురయ్య ని వారు పోరాడి సాధించిన,పెన్షన్ ఎలా వారు సింగరేణి ఉద్యోగులు రిటైర్మెంట్ అయ్యాక..పొందే లాభాలు గురించి తోటి ఉద్యోగులకు వివరించి న,గొప్ప నాయకుడు కామ్రేడ్ కొయురయ్యకు,గణ నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో..సెక్షన్ ఇన్చార్జిలు మాచర్ల శ్రీధర్,శీలం శ్రీనివాస్,సేఫ్టీ కమిటీ,క్యాంటీన్ కమిటీ,మైన్స్ కమిటీ మెంబర్స్,ముఖ్య కార్యకర్తలు ఎస్ %ఒ% డి ఉద్యోగులు పాల్గొన్నారు.



# నిజాం చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్,05 (నిజం న్యూస్ ) ఈ రోజు మహబూబాబాద్ పట్టణంలో గణేష్ నిమజ్జనం జరిగే నిజాం చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. సుమారు 100 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు నిమజ్జన శోభాయాత్ర జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జన



కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఎస్పీ వెంట మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులున్నారు.

# గణేశున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే





రామగుండం సెప్టెంబర్ 5, (నిజం న్యూస్) రామగుండం శుక్రవారం రోజున,రామగుండం లోని పలు వినాయక మండపంలోని వినాయకులను దర్శించుకుని, కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదానం కార్యక్రమంలో..పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్.ఈ కార్యక్రమంలో..మాజీ కార్పొరేటర్స్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 04 నిజం చెబుతాం గూడూరు మండలం భూపతి పేట ప్రాథమికోన్నతపాఠశాలలో పనిచేస్తున్న ఇంజపూరి నీరజ మేడం కు మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నిక కావడం జరిగింది కావున పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చింతనూరు కృష్ణమూర్తి మరియు ఉపాధ్యాయ బృందం సన్మానించడం జరిగింది నీరజ మేడం గత 23 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో రాణించడం జరుగుతుంది . దీనికి గ్రామస్తులందరూ అభినందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఇంకా ఇలాంటి ఉత్తమ అవార్డులు ఎన్నో అందుకోవాలని కోరడం జరిగింది.




# ఘనంగా జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 5(నిజం న్యూస్) నర్సంపేట పట్టణంలో శుక్రవారం (5-సెప్టెంబర్) మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జామా మస్జిద్ కమిటీ, జమాలే బహార్ దర్గా కమిటీ, తాజ్ ఖుర్షీదియా యూత్ కమిటీ, అల్ మదీనా యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు విశేషంగా సాగాయి.గురువారం రాత్రి జామే మస్జిద్ లో జల్సా జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ నిర్వహించగా, అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. శుక్రవారం ఉదయం 10 గంటలకు జామే మస్జిద్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, సుమారు 20 మంది యువత సేవా దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేశారు.మధ్యాహ్నం 2 గంటలకు జామే మస్జిద్ వద్ద మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త గారి జీవితమే సమాజానికి ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో సేవ, ప్రేమ, స్నేహభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జామా మస్జిద్ కమిటీ




అధ్యక్షులు మీర్జా మసూద్ అలీ బేగ్ మాట్లాడుతూ %-%"మిలాద్ ఉన్ నబీ సందర్భంగా రక్తదాన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అందరికీ స్ఫూర్తిదాయకం. సమాజానికి సేవ చేయడం ద్వారానే ప్రవక్త బోధనలు ఆచరణలో పెట్టినవారమవుతాము" అని పేర్కొన్నారు

# వాగులో గల్లంతైన రవి మృతి

**- మూడు రోజుల తరువాత మృతదేహం వెలికితీత**



కొత్తగూడ మండల రిపోర్టర్ సెప్టెంబర్ 5(నిజం న్యూస్)పందెం గ్రామానికి చెందిన బచ్చుల రవి (38) మూడు రోజుల క్రితం ఇంటి నుండి పొలం పనుల కోసం వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు మూడు రోజులుగా వెతికినా ఫలితం లేకుండా పోయింది.మొదట రవి బంధువుల ఇళ్లకు వెళ్లి ఉంటాడని భావించిన కుటుంబ సభ్యులు అక్కడ కూడా ఆచూకీ లభించకపోవడంతో వాగు వెంట, పొలాల వైపు గాలింపు ప్రారంభించారు. చివరికి ఈరోజు ఉదయం గ్రామ సమీపంలోని ఉమ్మలేరు వాగులో ఒక చెట్టుకు చిక్కిన రవి మృతదేహం కనిపించడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.సమాచారం అందుకున్న బయ్యారం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఇల్లేందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రవి మృతి వార్తతో కుటుంబ సభ్యులు బోరున విలపించగా, గ్రామం మొత్తాన్ని విషాద ఛాయలు ఆవరించాయి.

## మిలాద్ ఉన్ నబీ సందర్బంగా ప్రభుత్వ ఉద్ధాశ్రమంలో పండ్లు పంపిణి

తంగళపల్లి, సెప్టెంబర్ 5, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మదిన మసీద్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు పురస్కరించుకొని మసీద్ లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, ముస్లీమ్ సోదరులు అందరూ కలిసి బైక్ ల పైన ర్యాలీగా వెళ్లి ఇందిరమ్మకాలనీ ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తంగళ్ళపల్లి మండలం ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్, మదీనా మజీద్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఖాసిం సారంపల్లి అధ్యక్షుడు అనీఫ్, కమిటీ సభ్యులు ఖలీద్, సలీం, ఇమామ్, మహమూద్ హుస్సేన్, ఆరిఫ్, తంహీద్ రాజా, సాధుల్, అయాన్ మండేపల్లి, తాడూర్ మౌలానాలు సభ్యులు పాల్గొన్నారు.






# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న డాక్టర్ గోపీనాథ్..

**- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందు కున్న డాక్టర్ గోపీనాథ్.**
**- మొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు.**
**- ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఫౌండర్, డాక్టర్ గోపీనాథ్.**





స్టేట్ బ్యూరో, సెప్టెంబర్ 5. (నిజం న్యూస్)మహాబాద్ జిల్లా గూడూరు మండలం పాటి మీదిగూడెం లో టీచర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ న్ జన్మదిన సందర్భంగా జరుపుకునేటువంటి ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డును ఇతను బోధిస్తున్నటువంటి తీరుతెన్నులు సమాజసేవ కు గాను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి , ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు గార్ల చేతుల మీదుగా ఈరోజు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డును అందుకున్నారుఈ ఉపాధ్యాయుడు పిల్లలకు వినూత్న రీతిలో పాఠాలు బోధిస్తూ చిన్ననాటి నుండే మనకు ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలి. సమాజంలో ఏ విధంగా ముందుకు నడవాలో చిన్ననాటి నుండే నేర్పిస్తూ తనదైన ముద్ర వేసుకుంటూ తన వృత్తి ధర్మంతో పాటు ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఏర్పాటు చేసుకొని తన జీతం నుండి కొంత భాగాన్ని ప్రతి నెల వెచ్చిస్తూ పిల్లలుకు , పేద విద్యార్థులకు కావలసినవి అందిస్తూ సమాజంలో తనకంటూ ఒక ముద్ర వేసుకొని ప్రభుత్వ ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు కాకుండా అన్ని పనులు చేయగలరని సమాజంలో ప్రభుత్వ ఉపాధ్యాయుని గౌరవాన్ని రోజుకు పెంచుతున్నాడు.ఈ సందర్భంగా డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ, గూడూరు మండల అధికారి రవికుమార్ కి హెడ్మాస్టర్ సుమలత మేడం కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతూ, మనం కష్టాన్ని నమ్ముకుని మన అనుకున్నా లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఉంటే ఫలితమనేది దాని అంతట అదే వస్తుందని, నేను వచ్చి పోవడానికి కాదు ఇచ్చి పోవడానికి వాక్యాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతున్నానని, ఉపాధ్యాయుడు అనేవారు కేవలం నాలుగు గోడల మధ్యలో పాటలు బోధించడమే కాకుండా విలువలతో కూడిన విద్యను అందించాలని, ముఖ్యంగా సమాజంలో వారికి అవగాహన కల్పించాలని, విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే విధంగా చిన్నప్పటినుండి వారికి ఉత్తేజపరుస్తూ వినూత్నమైన రీతులలో పాఠాలు బోధిస్తే పిల్లలు ఆసక్తికరంగా వింటారని దానిని ఆచరణలో పెడతారని దానివల్ల సత్ఫలితాలు ఇస్తాయని అన్నారు.నేను భవిష్యత్తులో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు అందుకోవాలని అదే లక్ష్యంగా పెట్టుకున్నానని అన్నారు..

# లక్ష మంది ఆక్వా కార్మికుల ఉపాధి కాపాడాలి



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)సెప్టెంబర్ 5:- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న 50శాతం సుంకాల వల్ల కాకినాడ జిల్లా ఆక్వా రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని తక్షణమే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలగజేసుకొని ఆక్వా పరిశ్రమలు మూతపడకుండా, కార్మికుల తొలగింపులు జరగకుండా చర్యలు తీసుకోవాలని శుక్రవారం సిఐటియు కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్లు మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో సుమారు 1,50,000 ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతుందని, సంవత్సరానికి 10 లక్షల టన్నుల ఆక్వా ఉత్పత్తులు జిల్లా నుండి ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. కోనపాపపేట సముద్ర తీరంలో ఏర్పాటుచేసిన హేచరీస్ జిల్లా వ్యాప్తంగా విస్తరించి ఉన్న ఆక్వా ఫీడ్ తయారీ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లలో సుమారు లక్షమంది కార్మికులు ప్రత్యక్ష ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఆక్వా సాగు యంత్రాలు, మందులు అమ్మే దుకాణాల ద్వారా మరో 50 వేలమంది పరోక్ష ఉపాధి పొందుతున్నారని, ఈ సంక్షోభం కారణంగా అనేక చిన్న యూనిట్లు మూసివేసారని వెల్లడించారు. నెక్కంటి, దేవి, అవంతి, అపెక్స్ వంటి పెద్ద యూనిట్లలో ప్రొడక్షన్ని 50 శాతానికి పరిమితం చేసి ఆ మేరకు కార్మికులను తొలగిస్తున్నారని కొన్ని పరిశ్రమల్లో ఎనిమిది గంటల స్థానంలో 12 గంటలకు పనిని పెంచుతూ సంక్షోభ నష్టాన్ని కార్మికులపై నెడుతున్నారని విమర్శించారు. జిల్లా ప్రజలు ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వానికి ఓటేసి ఏడుగురు ఎమ్మెల్యేలను, ఒక ఎంపీని, డిప్యూటీ సీఎంని గెలిపిస్తే కొత్తగా ఉపాధి కల్పించడం పక్కనపెడితే, ఉన్న ఉపాధి కూడా పోతుంటే అలా చూడడం తప్పా సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పరిశ్రమల్లో కార్మిక శాఖ, ఫ్యాక్టరీ ఇన్స్ ఫెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసే వారిని, ఇప్పుడు పూర్తిగా తనిఖీలను నిషేదిస్తూ చట్టం చేయడంతో పరిశ్రమల్లో వస్తున్న మార్పులు బయటకు తెలియనివ్వడంలేదని తెలిపారు. ప్రభుత్వానికి కావలసిన విదేశీ మార్గద్రవ్యం ఈ ఆక్వా ఎగుమతుల ద్వారా వస్తుందని ఇప్పుడు అది సుంకాల ప్రభావంతో పడిపోయిందని, లక్ష నుండి నాలుగు లక్షల వరకు నష్టాన్ని ప్రతి ఆక్వా రైతు భరించాల్సి వస్తుందని తెలిపారు. ఇంత సంక్షోభంలో ఆక్వా రంగం ఉంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గానీ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పెద్దలు గాని తమకి పట్టనట్టు వ్యవహరించడం తగదన్నారు. కోల్పోయిన అమెరికా మార్కెట్ స్థానంలో కొత్త మార్కెట్లకు ఎగుమతి అవకాశాలు కల్పించి, ఆక్వా రైతులకు, పరిశ్రమ యాజమాన్యాలకు, జిల్లా కార్మికవర్గాన్ని ఆదుకోవాలన్నారు. జిల్లాలో ఏ ఒక్క కార్మికున్ని తొలగించినా ఉద్యమిస్తామని శేష బాబ్జి, రాజ్ కుమార్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, రాణి తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాల్లో యువత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం

**- ఈ సమావేశంలో పాల్గొన్న ఆల్ పార్టీ లీడర్లు:**



తంగళ్లపల్లి, సెప్టెంబర్ 5, (నిజం చెపుతాం)తంగళపల్లి మండల కేంద్రంలో గల రాజప్రపుల్ల రెడ్డి పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసినా రాజకీయాల్లో యువత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆల్ పార్టీ లీడర్లు, పలువురు యూత్ లీడర్లు పాల్గొని .యువత రాజకీయాల్లోకి రావాలి, స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలనే విషయాలపై చర్చలను జరిపారు. గెలిస్తే చరిత్ర, ఓడితే అనుభవం జెండాలు కట్టేది మనం, జేజేలు పలికేది మనం, పదవులు వాళ్ళకు కేసులు మనకా, జోకే వ్యవస్థకు స్వస్తి పలికి, మనకంటూ ఓ ఐడెంటీటి తెచ్చుకోవాలని, కుట్ర, కుతంత్రాలను పటా పంచలు చేసి, ఎత్తులకు పై ఎత్తులు వేయాలని, యువత తోనే రాజకీయ పార్టీలకు భవిష్యత్తు ఉంటుందని, కోట్లాడేది, కేసుల పాలయ్యేది ఎక్కువ యువతే కానీ పదవులకు మాత్రం అనర్హులంగా ప్రకటించ బడుతున్నాం అని, పార్టీలు వేరైన యువత అధికారంలోకి రావాలి, ఎన్ని రోజులు వాళ్ళను, వీళ్ళను గెలిపియ్యాలే, గెలిపించుడు కాదు మనమే గెలవాలీ, మానేమెందుకు పోటీ చేయొద్దు, మనమెందుకు గెలవొద్దు, స్థానిక సంస్థల ఎన్నికలో సత్తా చాటాలని, పలువురు పార్టీ లీడర్లు సమావేశామై చర్చించు కున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దంగుల నరసింహ్మ**



సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్05,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సెప్టెంబర్ 07,వ తారీకు,ఆదివారం నాడు ఉచిత మైగా వైద్య శిబిరాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సౌజన్యంతో ఎమ్మెల్యే తల్లి అయినటువంటి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దంగుల నరసింహ్మ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన తలపెట్టిన ఉచిత మెగా వైద్య శిబిరాల వలన ఎంతోమంది పేద ప్రజలకు కంటి సమస్యలు తొలగుతున్నాయని,అవసరమైన వారికి కళ్ళ అద్దాలు,కంటి ఆపరేషన్లు చేయించి నియోజకవర్గం ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని ఈ సందర్భంగా ఆయనకు నియోజకవర్గ ప్రజల నుండి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# మిత్ర సేన యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదానం





తంగళ్లపల్లి, సెప్టెంబర్ 5, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోనీ మిత్ర సేన యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో తంగలపల్లి మండల ఎస్సై ఉపేంద్ర చారి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరినీ శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించిన యూత్ కమిటీ సభ్యులు. అనంతరం గణేష్ నిమజ్జనాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించు కోవాలని ప్రజలకు యువకులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



తుర్కపల్లి, సెప్టెంబర్ 05(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్న కిష్టయ్య ఉపాధ్యాయురాలు బిజీ మోల్ ను సన్మానించారు .ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, జర్నలిస్టు తునికి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గణనాథులను దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ సెప్టెంబర్ 05(నిజం చెపుతాం )నెరడిగొండ మండలంలోని తేజపూర్ గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామంలో గల రెడ్డి యూత్ మరియు ఫ్రెండ్స్ యూత్ గణేష్ మండపాలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బజన కీర్తనాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. మండపాలకు విచ్చేసిన ఎమ్మెల్యే గారికి యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. వీరి వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, శివారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శోభన్ రెడ్డి, నల్ల లక్ష్మణ్, పద్నానాభ రెడ్డి, అజయ్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ప్రదీప్, రాజకీరన్ రెడ్డి, పోతారెడ్డి, ఉద్యాసాగర్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు

# ఉత్తమ అవార్డు గ్రహీత



నేరడిగొండ సెప్టెంబర్ 05 (నిజం చెబుతాం) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హిందీ జూనియర్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న చోపాడే సూరజ్ రాష్ట్ర ఉత్తమ లెక్చరర్ అవార్డుకు ఎంపిక కావడం మధుర లబాన సమాజానికి ఎంతో గర్వకారణమని, వారిని చూసి తాము ఎంతో గర్విస్తున్నామని ఈ సందర్భంగా వారికి సమస్త సమాజం తరపున హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని మధుర లబాన సమాజ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సాబ్లే అమర్ సింగ్ తెలిపారు.

# కైలాష్ టెక్డి ఆలయాన్ని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



బోథ్ సెప్టెంబర్ 05,(నిజం చెబుతాం) బోథ్ మండలంలోని మహారాష్ట్ర సరిహద్దుల్లో గల ప్రసిద్ధి గాంచిన శ్రీ నర్మదేశ్వర ఆలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అతిపురాతనమైన దేవస్థానాన్ని బిఆర్ఎస్ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా లింబా మహరాజ్ ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ఎలుక రాజు, రాథోడ్ సజన్, రూప్చంద్, బాబు సింగ్, రాం, ప్రవీణ్ దేవేందర్ రెడ్డి, సకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ అఖిల్ మహాజన్ ను కలిసిన ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ నేతలు..

ఇచ్చోడ సెప్టెంబర్ 05,(నిజం చెబుతాం) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ నేతలు జిల్లా ఎస్పీ మహాజన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన అనంతరం వారి దృష్టికి..

వికలాంగుల, ఆసరా చేయుత పింఛన్ల పెంపుకై రాష్ట్రవ్యాప్త ఉద్యమ కార్యచరణలో భాగంగా ఎమ్మార్పీఎస్, విహెచ్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా, అలాగే 12వ తేదీన అన్ని ఎమ్మార్వో కార్యాలయల ముందు ధర్నా, 21 నుండి 26 వరకు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయల ముందు నిరాహార దీక్షలు 27న రహదారుల దిగ్బంధం, కార్యచరణ ఉన్నందున, కండ్లు, కాళ్లు, చేతులు లేక జీవచ్ఛవంలా బ్రతుకుతూన పక్షాన వృద్ధాప వృద్ధులు భర్తలు చనిపోయి వితంతువులుగా, బీడీ, నేత గీత కార్మికులు పక్షాన ఈ తెలుగు నేలపైన 30 సంవత్సరాలుగా శాంతియుత పద్ధతిలో పోరాటాన్ని మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పెన్షన్ల కోసం పోరాటం చేయడం వలన కొంత మేలు జరిగింది,కావున మానవీయ మానవత దృక్పథంతో ఈ ఉద్యమ కార్యచరణను ముందుకు



తీసుకుపోయేందుకు సిద్ధమవుతున్న తరుణంలో రాజ్యాంగ పరిధిలో ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుత నిరసనను తెలియజేసుకునే అవకాశాన్ని తమకు కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది,ఈ సందర్భంగా కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, విహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి ప్రేమ్ రాజ్, నాందేవ్ కడదార పోచన్న తరుడి శంకర్ దేవిదాస్ దాసరి అశోక్ కిషోర్ కిషన్ కలిసిన వారిలో ఉన్నారు..

# ఎస్సై ఇమ్రాన్ ఖాన్ కి ఘన సన్మానం

నేరడిగొండ సెప్టెంబర్ 05 (నిజం చెపుతాం )నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామ యాదవ్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఎస్సై ఇమ్రాన్ ఖాన్ గారికి సన్మానం చేసిన యాదవ సంఘ యువకులు పెద్దలు కుమారి గ్రామ లో గల హనుమాన్ గణేష్ నిమజ్జనానికి డ్యూటీ పై వచ్చిన ఎస్సై కి యాదవ సంఘ యూత్ సభ్యులు నిర్వహిస్తున్న విందు భోజనానికి ఎస్సై ని ఆహ్వానించారు వచ్చినటువంటి ఎస్ఐ ఇమ్రాన్ ఖాన్ కి యూత్ సభ్యులు పెద్దలు కలిసి శాలువాతో సన్మానించారు అనంతరం ఎస్సై మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో గణపతిని నిమజ్జనం చేసుకోవాలని డీజేలు సౌండ్లు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా భజనలతో జరుపుకోవాలని సూచించారు అనంతరం విందు భోజనంలో పాల్గొన్నారు ఇందులో యాదవ సంఘం సభ్యులు వొర్స భూమన్న. వొర్స చంద్రశేఖర్. బుస రమణ.బండారి శ్రీనివాస్. ఎట్టం రమణ.



పుర్రె లక్ష్మణ్. వొర్స రవి.మాజీ ఉప సర్పంచ్ గడ్డం నరేష్ రెడ్డి. యూత్ సభ్యులు. అగ్గు శ్రీనివాస్. వొర్స వివేక్. పుర్రె నితిన్. తదితరులు ఉన్నారు

# దిక్సూచీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కామన్ పల్లి పాఠశాలకు ఎల్ఈడి టీవీ అందజేత

జన్నారం,సెప్టెంబర్ 05,(నిజం చెపుతాం ప్రతినిధి) దిక్సూచీ ఫౌండేషన్ సభ్యులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామన్ పల్లి ప్రైమరీ స్కూల్ కి ఎల్ఈడి టీవీ అందజేయడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు దాతల సహకారం ఎంతో అభినందనీయమని జన్నారం ఎంఈఓ విజయ్ కుమార్ అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నర్సింహులు,మారుతీ, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,షఫీక్ తదితరులు పాల్గొన్నారు.




# యూరియా అంధకఅల్లాడుతున్న రైతులు

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ ఐదు నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో పిఎసిఎస్ నందు యూరియా వచ్చిందని తెలిసిన వెంటనే ఐదు







గంటలకు క్యూ లో నిలబడ్డ ఒక్క బస్తా కూడా యూరియా అందట్లేదని రైతులు వాపోతున్నారు వేపల సింగారం బూరుగడ్డ అమరవరం లింగగిరి ప్రతి ఒక్క గ్రామంలో యూరియా కొరత తీవ్రంగా ఉంది ప్రభుత్వం యూరియా కొరత లేదని చెబుతుంటే కానీ గ్రామాలలో తీవ్రంగా కొరత ఉంది ప్రభుత్వం చెప్పేది నిజం కాదో మాకు తెలవదు కానీ మాకు మాత్రం యూరియా దొరకక అల్లాడుతున్నారు నాట్లు అయిపోయి 20 రోజులు కావస్తున్నా గాని యూరియా వేయలేకపోతున్నాం పొలాలు ఎర్రబడుతున్నాయి పిలక దశలో యూరియా వేయకపోతే పిలక రాక పెట్టిన వరి నాట్లు పెట్టినట్టే ఉంటాయి కావున సకాలంలో యూరియా పంపించి రైతులను ఆదుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు ప్రభుత్వ అధికారులు స్పందించి యూరియా దిగుమతి అయ్యే విధంగా చూడాలని కోరుకుంటున్నారు హుజూర్నగర్ నియోజకవర్గంలో హుజూర్నగర్ మండలంలో వరి అధికంగా ఉండటం వల్ల యూరియా అధికంగా వాడుతుంటారు అది గమనించి యూరియా సప్లై చేయవలసిందిగా రైతులు కోరుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసిన పాపానికి మునుపటి రోజులు తీసుకొస్తారని వారు చెప్పిన విధంగానే యూరియా కోసం రైతులు ఎగబడుతున్నారు

# పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి మోదీ లక్ష్యం

## ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం)మేడ్చల్ నియోజకవర్గంలోని పిర్జాదిగుడ కార్పోరేషన్ బీజేపీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ కి పాలాభిషేకం ఎర్రకోట బురుజులపై చెప్పిన మాటను నిలబెట్టుకున్న మన ప్రధాని నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు – ఏనుగు సుదర్శన్ రెడ్డి కొత్త జీఎస్టీ సంస్కరణలతో %–% దేశ ప్రజలందరికీ మరింత లాభంపాలు, మందులు, విద్యా వస్తువులు 0% జిఎస్టి ట్రాక్టర్లు, ఇరిగేషన్ పరికరాలు 5% జీఎస్టీ మాత్రమే బైక్‌లు కార్లు ఆటోలు 28% నుంచి 18% తగ్గింపు ఎం ఎస్ ఎం ఈ లు %ు% స్టార్టప్స్‌కి సులభ రిజిస్ట్రేషన్ %ు% వేగవంతమైన రిఫండ్లు రైతు నుండి విద్యార్థి వరకు,వ్యాపారి నుండి వినియోగదారు వరకు, అందరికీ ఊరట ఇచ్చే సంస్కరణలు!ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైయస్సార్ మాట్లాడుతు ఇదిరైతు నుండి విద్యార్థి వరకు,వ్యాపారి నుండి వినియోగదారు వరకు, అందరికీ ఊరట ఇచ్చే సంస్కరణలు, కేవలం పన్ను సంస్కరణ కాదు... వికసిత భారత్ కోసం బలమైన అడుగు.అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా యువమోర్చా అధ్యక్షులు



పవన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప్ , జిల్లా అధికార ప్రతినిధి జైపాల్ రెడ్డి , సుజాత, సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి, సుధాకర్ చారి, శశి, ప్రధాన కార్యదర్శి బాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

## - టీపీటీఏ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు యాదవ

హుజూర్ నగర్ సెప్టెంబర్ నిజం చెపుతాం న్యూస్ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ టీచర్స్ కు ఘన సన్మానం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ టి పి టి ఏ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో, స్థానిక ఆఫీసులో ప్రైవేట్ టీచర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీటీఏ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ మాట్లాడుతూ.. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎన్నో కష్టాలను ఎదుర్కొని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడిన ప్రైవేట్ టీచర్ల సేవలు వెలకట్టలేనివి. సమాజానికి వెలుగునిచ్చే గురువులను గుర్తించి సత్కరించుకోవడం మన బాధ్యత" అని అన్నారు. ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు టీపిటీఏ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ అధికారులతో చర్చించి ప్రైవేట్ ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు, ఆర్థిక సహాయం అందేలా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో భాగంగా, విద్యా రంగంలో సుదీర్ఘకాలం సేవలందించిన పలువురు సీనియర్ ఉపాధ్యాయులను సన్మానించారు.పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తమను గుర్తించి గౌరవించినందుకు



టీపీటీఏ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రైవేట్ టీచర్లందరిలో స్ఫూర్తి నింపిందని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు ప్రేరణ లభించిందని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షులు మన్నెం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాంబాబు, ఈసీ మెంబర్ పింగళి నర్సిరెడ్డి నియోజకవర్గ ఉపాధ్యక్షులు , కృష్ణకుమారి, నాగేంద్రబాబు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కవిత, విజయ్ కుమార్ పిల్లి ఆనంద్, మరియు కమిటీ సభ్యులు సునీత, వెంకటేశ్వర్లు, సింగం నాగమణి,రాకేష్ ,శ్రీనివాస్ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

# గణపతి యూత్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 5 నిజం చెపుతాం న్యూస్ తిలక్నగర్ 14వ వార్డ్ గణపతి యూత్ కమిటీ ఆధ్వర్యంలో 14వ వార్డు ఇంచార్జ్ కోలపుడి యోహాన్ కి ఇందిరాల వెంకటేష్ కిసన్మానం చేయడం జరిగిందిహుజూర్నగర్ పట్టణం తిలక్నగర్ 14వ వార్డులో గణపతి ఉత్సవాల్లో భాగంగా వార్డు ఇంచార్జ్ కోలపుడి యోహాన్ గారికి ఇందిరాల వెంకటేష్ కి కమిటీ తరపున సన్మానం చేయడం జరిగింది యోహాన్ మాట్లాడుతూ గణపతి యూత్ కమిటీ వారు గణేష్ నవరాత్రి ఉత్సవాలు క్రమం తప్పకుండా 22 సంవత్సరాల నుంచి ఘనంగా నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు మరియు ఇతర సంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆ ప్రాంతాలు మహిళలు పెద్దలు యువకులు అందరూ కులాలకు మతాలకు అతీతంగా అందరికీ నిదర్శనంగా కలిసి మెలిసి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరమని ముందు రోజుల్లో కూడా అందరికీ ఆదర్శంగా ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని గణపతి యూత్ కమిటీ వారిని అభినందించారు.



తదనంతరం గణపతి ఉత్సవాల్లో ఆటల పోటీల్లో గెలిచిన చిన్నారులకు కోల్లపూడి యోహాన్ ఇందిరాల వెంకటేష్ మరియు కమిటీ సభ్యుల చేతుల మీదుగా మెమొంటో బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తిలక్ నగర్ గణపతి యూత్ కమిటీ వారు మరియు మహిళలు యువకులు, పెద్దలు పాల్గొన్నారు

# శ్రీ గణనాధుని నవ రాత్రోత్సవాలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 05 శ్రీ గణనాధుని ఉత్సవాలు శుక్రవారం రోజున మద్నూర్ మండల కేంద్రంలో శ్రీ కుమార్ గణేష్ మండల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గణనాధునికి భక్తితో పూజలు చేసి గణపతికి పువ్వుల మాలవేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు మరియు ఈ సందర్భంగా శ్రీ కుమార్ గణేష్ మండల్ ఆధ్వర్యంలో అందరితో కలిసి మరియు అందరికీ అన్న ప్రసాదం వడ్డించారు మరియు అందరితో కలిసి అన్న ప్రసాదం జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు కూడా భోజనం చేశారు



# చిలుక నగర్ డివిజన్ పలు కాలనీ లలో గణనాథుల దర్శించి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బీరప్ప గడ్డ, అన్నపూర్ణ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద, గణేష్ నగర్ లో, బీరప్ప గడ్డ మస్జిద్ వెనకాల వీధిలో, ఆనంద్ నగర్ ,వెంకటేశ్వర కాలనీలోని, చిల్కానగర్ గుట్టపై గణనాధుల వద్ద ప్రత్యేక పూజలో పాల్గొన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం అన్నదాన కార్యక్రమంలో అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్రెడ్డి కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్ , మహమూద్,ఫోటో బాలు బింగి శ్రీనివాస్, శ్యామ్ బాలు బంటి మొదలగు వారు పాల్గొన్నారు

# అబివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 05(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులోని అర్బన్ ఫారెస్ట్ పార్కులో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్,నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేకర్, సబ్ కలెక్టర్ ఉమ హారతి అనంతరం మంత్రి మాట్లాడుతూ అర్బన్ ఫారెస్ట్ డెవలప్మెంట్ పార్కు ఏర్పాటు చేయాలని ఇంత మంచి ఆలోచన చేసిన మీ ఎంపి సురేష్ కుమార్ శెట్కర్,ఎమ్మెల్యే సంజీవరెడ్డి అని మంత్రి



ఎంపి,ఎమ్మెల్యే గారినీ అభినందించారు మా ఆంథోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం లో కూడా అటవీ శాఖ కు 3000 ఎకరాల భూమి ఉంది దానిని కూడా అర్బన్ ఫారెస్ట్ డెవలప్మెంట్ గా అభివృద్ధి చేస్తాం ఈ ఆలోచన రావడానికి కారణం మీ ఎంపి సురేష్ కుమార్ శెట్కర్,ఎమ్మెల్యే సంజీవ రెడ్డి గారే అని మంత్రి అన్నారు. ఈ పార్కు వలన ప్రజలు వృద్ధులు వారి కుటుంబలతో కలిసి కొద్ది సేపు పార్కు లో గడిపి వెళ్తారు ఈ పార్కుకు క్లాక్ టవర్,మినీ వాటర్ ఫాల్స్ వంటి ఏర్పాటు చేస్తున్నందుకు ఫారెస్ట్ అధికారులను మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఫారెస్ట్ అధికారులు,జిల్లా ఉన్నతాధికారులు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రఘు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీఆర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం)ఉప్పల్ వినాయక్ నగర్ కాలనీ చెందిన రఘు (వదిన) గుండెల్లి అనసూయ నిన్న మృతి చెందారు విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి రఘు కుటుంబాన్ని పరామర్శించారు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు అనసూయ మృతి వారి కుటుంబానికీ తీరని లోటు అన్నారు,

# ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు వైయస్సార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం) విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజానికి ఉత్తమ పౌరులను అందించే అనిర్వచనీయమైన పాత్రను పోషిస్తున్న సేవలందించిన, ఉపాధ్యాయులందరిని గౌరవిస్తు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నారపల్లి మహాలక్ష్మి పురం కాలనికి సంబంధించిన రిటైర్డ్ టీచర్ బండోజు బిక్షపతి చారి నివాసంలో ఆయనకు గౌరవప్రదంగా శాలువాతో సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కాంటెస్టడ్ ఎమ్మెల్యే, మాజి ఎంపీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఏనుగు సుదర్శన్ రెడ్డి

## అంగ రంగ వైభవంగా 3వార్డ్ గణేష్ నగర్ గణేశుడు నిమజ్జన కార్యక్రమం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 5 నిజం చెపుతాం న్యూస్ రికార్డు స్థాయిలో 1,80,000 వేల రూపాయలతో గణేష్ నగర్ లడ్డూని వేలంలో దక్కించుకున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి హుజూర్నగర్ లో తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఈరోజు మూడవ గణేష్ నగర్ లో వినాయకుడు నిమజ్జనం కార్యక్రమాలు రంగ రంగ వైభవంగా నిర్వాహకులు నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా హుజూర్నగర్ నియోజకవర్గం కైవసం చేసుకున్న హుజూర్నగర్ మున్సిపల్ మాసి వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో, మహిళా మణుల కోలాట నృత్య ప్రదర్శనలతో 36కేజీ ల లడ్డు ను తల మీద ఎత్తుకొని తీసుకొని వెళ్లడం జరిగింది.. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు వార్షికోత్సవలుగా గణేష్ నగర్ లో ఘనంగా గణేశుని ఉత్సవాల నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కూడా అదే ఉత్సాహంతోటి ఉత్సవాలు నిర్వహించామని, ప్రతిరోజు సాయంత్రం వేళలో చిన్నపిల్లలకు డాన్స్ బేబీ డాన్స్, ఆటల, పాటల పోటీలు, మహిళలకు కోలాట, భరతనాట్య ప్రదర్శనలు, నృత్య ప్రదర్శనలు ఘనంగా నిర్వహించామని, మహానదాన కార్యక్రమాల్లో మూడు వేలకు మందికి పైగా అన్నదాన



కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందనినిమజ్జన కార్యక్రమం లో మహిళా మణులు అందరూ ఒకే ఒకే కలర్ రకం చీరల తో కోలాట ప్రదర్శన ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సంకలమద్ది అశోక్ రెడ్డి, వట్టి కూటి శ్రీనివాస్ గౌడ్ ఏ జి పిసురేష్ నాయక్, సక్రనాయక్, నంద్యాల వెంకట్ రెడ్డి, గంజి శివ,సులువ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు బచ్చలకూరి బాబు,వెంకటనారాయణ, కొండా నాయక్,అనంత రాములు, పాలెపు నాగరాజు నకీరకంటి అంజయ్య, చందర్రావు, వెంకట్ రెడ్డి నాగేంద్రబాబు కాలనీవాసులు, పెద్ద ఎత్తున మహిళలు, పాల్గొన్నారు.

# గల్లీ క గణేష్ ఉత్సవ కమిటీ
# గణనాథుడి లడ్డు వేలం పాట 210000

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – గల్లిక గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వినాయక నవరాత్రి పూజలు.ఇందులో భాగంగా గురువారం రాత్రి జరిగిన లడ్డు వేలంపాటలో గణేశుని లడ్డూ భారీ ధర పలికింది. మొదటి లడ్డు గుంటి యాదగిరి సాగర్ 210000 దక్కించుకోగా రెండవ లడ్డు దయాకర్ సాగర్ 108000 కి కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు లడ్డును వారికి అందచేసి అభినందనలు తేలిపారు.అనంతరం వినాయక అనుగ్రహం వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని, విఘ్న వినాయకు స్వామి కి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, భక్తులు భారీ ఎత్తున పాల్గొని



విజయవంతం చేసినందుకు కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తేలిపారు.

# గిరిజన తెగ బంజారాల జోలికి వస్తే ఖబర్ధార్

### -రాష్ట్ర జాయింట్ సెక్రటరీ భూక్యా అల్వర్ స్వామి నాయక్.



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – తెలంగాణా రాష్ట్రంలో అన్నా తమ్ముల వలె కలిసి ఉన్న గిరిజన తెగల మధ్య కొంతమంది తమ రాజకీయ లబ్ది కోసం తెల్లం వెంకట్రావు, స్వయం బాబురావు లు ఎస్టీ లో నుంచి బంజారాలను తీసివేయాలని అనుచిత వాక్యాలు చేస్తున్నారనీ అల్ ఇండియా బంజారా సేవాసంఘ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ భూక్యా అల్వర్ స్వామి నాయక్ అన్నారు. రాజ్యాంగ బద్దంగా మమ్మల్ని ఎస్టీ లొ చేర్చారు కానీ వీరి స్వార్ధ ప్రయోజనాలకోసం గిరిజన తెగలో చిచ్చు పెడుతున్నారనీ, గిరిజన తెగలలో అతిపెద్ద తెగ బంజారాలు మాజోలికి వస్తే కాలి బూడిద అయిపోతారనీ, అదేవిధంగా తెలంగాణా లొ ఉన్న అన్నీ రాజకీయ పార్టీలకు హెచ్చరిస్తున్నామనీ తెలిపారు. గిరిజనుల మధ్య చిచ్చు పెట్టడానికి చూస్తున్న వారికి పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలనీ అలా%శీ%టి వారిని ఏ పార్టీలో చేర్చుకోకూడదన్నారు. తాము పార్టీలకు అతితంగా ఒక్కటై ఒక ప్రళయం సృష్టించబోతున్నాము జాగర్త అని హెచ్చరించారు.

# గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

భద్రాచలం సెప్టెంబర్ 05(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,పచ్చదనంతో భద్రాచలం నియోజకవర్గం నిండుగా ఉండాలని ఉద్దేశంతో గ్రీన్ భద్రాద్రి వారు మొక్కలు నాటడం అభినందనీయం.భద్రాద్రి నిత్యం పచ్చదనం గా ఉండాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి స్టాఫ్ మరియు మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ కమిటీ హాల్, శ్రీరామ్ నగర్, పాపిరెడ్డి నగర్, రాజీవ్ గృహకల్ప, నెహ్రు నగర్, గోపినగర్ లలో మరియు పలు వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిమర్జన మరియు పూజ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి నిమర్జన కార్యక్రమాలను ప్రారంభించిన కార్పొరేటర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఈకో ఫ్రెండ్లీ గణపయ్యను ప్రతిష్టించి భావి తరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం ప్రజలు, భక్తులు, నిర్వాహకులు సమన్వయము పాటిస్తూ.. పోలీస్,





మున్సిపల్, విద్యుత్ అధికారులకు సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో నిమర్జనం జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రాధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, యువ నాయకులు ప్రీతం మిర్యాల, దాకయ్య గౌడ్, వినయ్ గౌడ్, శ్రీకాంత్ దేవులపల్లి, రమేష్, మహేందర్, వేణు గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నర్సింహా, అలీ, మహేందర్ సింగ్, రాజశేఖర్, రంజిత్ సాగర్, రవికిరణ్, సత్యనారాయణ, రమేష్, శ్రీకాంత్, సుమన్, సాయికిరణ్ గౌడ్, సమీర్, సాయి, వినాయ్, నాందేవ్, నరేందర్, సలీం, ఉమా, అఖిల్, భరత్ మహిళలు స్వరూప, లక్ష్మి, సుధారాణి, సౌజన్య, జయ, ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహణ

భద్రాచలం, సెప్టెంబర్ 5:(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం (26439) ఆధ్వర్యంలో హరిత హెూటల్, టీజీ టూరిజం, భద్రాచలం నందు టీచర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ వి. వరలక్ష్మి,ఇమెడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ దారా బాలాజీ రావు,అసిస్టెంట్ గవర్నర్ పి. శ్రీమహాలక్ష్మి, ప్రోగ్రాం చైర్మన్ రోటరీన్ పలివెల రవి కుమార్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ అజీమ్,సెక్రటరీ సి.ఏ.పి. బాల శ్రీ కృష్ణ మహేంద్ర, కోశాధికారి పి. హరి ప్రసన్న కుమార్.నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల నుండి చిలకమారి శ్రీనివాసరావు, జి.పద్మజ,రథిగడప రామదేవి, లవుడియాసిద్దు,కె. వి. వి. ఎస్. మూర్తి,ఎన్. పవన్ కుమార్, రోటరీన్ అవుళూరి శ్రీనివాసరెడ్డి, తొటపల్లి వెంకట బాలయోగి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల నుండి కె. నాగమణి, ఉమా మహేశ్వరి,యు.వెంకటేశ్వరరావు,ఆర్.రేవతి,మోతుకూరి







సుధాకర్, కె. మంగా తాయారు, లింగం హిందు ప్రియా, కొళ్ళు సరిత,టీ.చంద్రశేఖర్ రాజు ఉపాధ్యాయులను సత్కరించారుఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు అందరూ చురుకుగా పాల్గొని ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి..

**- ప్రైవేట్, కార్పోరేట్ హాస్పిటలలో జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు అందించాలి.**

**- మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి, అరుణ్**

**- రోడ్డు ప్రమాదాలకు గురైన ఇరువురి జర్నలిస్టులను పరామర్శించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ కమిటీ**





మధిర సెప్టెంబర్ 5,నిజం చెపుతాం తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు తక్షణమే హెల్త్ కార్డులను మంజూరు చేయాలని,అన్ని ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అర్హులైన జర్నలిస్టులకు ఉచిత సేవలు అందించాలని మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవి అరుణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో రోడ్డు ప్రమాదానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న ఈనాడు రూరల్ రిపోర్టర్ నీరుకొండ మురళి, మాటూరు పేట గ్రామానికి చెందిన జీ తెలుగు న్యూస్ రిపోర్టర్ బాణాల రామకృష్ణను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ కమిటీ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల అందరికీ తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, అన్ని ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు అందే విధంగా చూడాలని వారు తెలిపారు. నిత్యం సమాజంలోని వార్తల సేకరణకు వెళ్తున్న జర్నలిస్టులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, అదేవిధంగా ఎక్కువ పని ఒత్తిడి వల్ల అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్న సందర్భంలో జర్నలిస్టులకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేనందున ప్రభుత్వమే చొరవ తీసుకొని జర్నలిస్టులకు అండగా ఉండాలని వారి ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా ఇవ్వాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జివి, సెక్రటరీ అరుణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, ఉప కోశాధికారి శ్రీధర్, ప్రచార కార్యదర్శి అర్జున్, ఉపాధ్యక్షులు లిక్కి రవీందర్, సహాయక కార్యదర్శిలు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, చారుగొండ్ల నరసింహమూర్తి, కార్యవర్గ సభ్యులు ఆదూరి విజయరాజు, దోర్నాల వేణు, అయ్యప్ప, బాణాల శంకరాచారి, వేల్పుల పవన్, మోహన్ రావు, పగిడిపల్లి ప్రభాకర్, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జి.ఎస్టి.ధరల తగ్గింపుపై భద్రాచలం బీజేపీ పాలాభిషేకం

భద్రాచలం సెప్టెంబర్05(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నిత్యావసర వస్తువులు, మెడిసిన్స్, ఎలక్ట్రానిక్స్, ఇన్సూరెన్స్ తదితర విభాగాల్లో జి.ఎస్టి ధరలు తగ్గించడంతో ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ భద్రాచలం బస్ స్టాండ్ సెంటర్లో బీజేపీ కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోడి, చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా రావు, మాట్లాడుతూ,ప్రధాని మోడి నాయకత్వంలో దేశం ముందుకు సాగుతున్న,జి.ఎస్టి సంస్కరణలు పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నేరుగా లాభం చేకూరుస్తున్నాయి. ఔషధాలు, లైఫ్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్, టీవీలు వంటి వినియోగ వస్తువులపై పన్ను తగ్గించడం ద్వారా సామాన్యులకు ఉపశమనం లభిస్తోంది. ఈ సంస్కరణలు విజయదశమి కానుక లాంటివి. రైతు సంక్షేమమే దేశ సంక్షేమం అన్న సిద్ధాంతంతో బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోంది"అని అన్నారు.అదే సమయంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వంను విమర్శిస్తూఒక యూరియా 45 కేజీ బస్తా అసలు ధర రూ. 2500 ఉన్నా రైతు కేవలం రూ. 267 మాత్రమే చెల్లిస్తున్నాడు. అదే విధంగా,డి.ఏ. పి.50 కేజీ బస్తా అసలు ధర రూ. 3770 ఉన్నా రైతు కేవలం రూ. 1311 మాత్రమే చెల్లిస్తున్నాడు. మిగతా మొత్తాన్ని కేంద్రం సబ్సిడీ రూపంలో భరిస్తోంది. అంటే ప్రతి ఎకరానికి రెండు పంటలకే రైతు కుటుంబం దాదాపు రూ. 18,600 కంటే ఎక్కువ లాభం పొందుతోంది. అదనంగా, సంవత్సరానికి రూ. 6000 కిసాన్ సమ్మాన్ నిధి అందుతుంది. ఇంతటి సబ్సిడీ ఇస్తున్నా రాష్ట్రంలో యూరియా సరఫరా లోపాలు, బ్లాక్ మార్కెటింగ్ కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన పర్యవేక్షణ చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. రైతు సంక్షేమంలో నిర్లక్ష్యం చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది" అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, మండల ఉపాధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, శేర్ శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, పి.సి. కేశవ్, ఓబీసీ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు గంగులకుర్తి రామచారి, గార్లపాటి శ్రీను, దురుసోజు పాండురంగాచారి, కార్యకర్తలు కోదుమూరి సాయి, జొన్నదుల రాజేశ్వరావు, ఐటీసీ డిస్ట్రిబ్యూటర్ భద్రంగారు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గురుపూజోత్సవం..



భద్రాచలంసెప్టెంబర్05 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం సర్వేపల్లి రాధాకృష్ణ, జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవ వేడుకలు మండల విద్యావనరుల కేంద్రం, భద్రాచలం మండలం నందు మండల విద్యాశాఖ అధికారి, టీ. రమ,అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచల శాసనసభ్యులు డాక్టర్,తెల్ల%శీ% వెంకట్రావు, మాట్లాడుతూ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకు వచ్చిన మహనీయుడు సర్వేపల్లి అని కొనియాడారు. సాధారణ ఉపాధ్యాయుని స్థానం నుండి అత్యున్నతమైనటువంటి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగిన మహానీయుడు సర్వేపల్లి అని ఉపాధ్యాయులందరూ వీరిని ఆదర్శంగా తీసుకుని విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. తను డాక్టర్ గా ఉన్నత స్థితిలోకి రావడానికి తనకు చిన్ననాటి నుండి చదువు చెప్పిన ఉపాధ్యాయులని గుర్తుచేసుకొని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశిష్ఠ అతిథిగా పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి నారాయణ, మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదని, తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు మాత్రమే జ్ఞానాన్ని ఇవ్వగలిగిన స్థాయి కలిగిన వారని కొనియాడారు. భద్రాచలంమండలం విద్యాభివృద్ధిలో ముందు ఉంచడానికి ప్రయత్నిస్తున్న మండల విద్యాశాఖ అధికారి రమ యొక్క సేవలను కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారి రమ మాట్లాడుతూ భద్రాచలం మండలం అన్ని విద్యాపరమైన విషయాలలో ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నామని అభివృద్ధికి సహకరిస్తున్న శాసనసభ్యులు,కి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి,కి ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే భద్రాచలం మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించబడిన ఏడుగురు ఉపాధ్యాయులు బి.రమాదేవి, కె. పాపయ్య,ఏ. బ్రహ్మేశ్వర రావు, కె. కరుణ్ కుమార్, టి, ఏడుకొండలు, కె వి ఎస్ మూర్తి, జి జాన్సన్. లను శాసనసభ్యులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పద్మజ, శ్రీనివాసరావు, టీఎస్ యుటిఎఫ్. జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్,పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనుకొండ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు మేరి,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కాంతారావు, శ్రీనివాస్ రావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండలంలోని ఉపాధ్యాయులు, సీసీఓ బేబీ కుమారి, సిఆర్పిలు రామకృష్ణ,గోపి గార్లు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతోను మరియు షీల్డ్ తోను ఘనంగా సత్కరించడం జరిగింది.

# ఘనంగా గోమాత పూజా కార్యక్రమం



హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 5 నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో శ్రీ ఆది వరహా లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము నందు ప్రతి శుక్రవారం గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు ఉదయం 10 గంటలకు గోపూజ కార్యక్రమం జరిగినది అదనంతరం శ్రీ గోదా వేణుగోపాల భజన బృందంతో భజన కార్యక్రమంలో నిర్వహించినారు గోపూజ కార్యక్రమం నకు సహకరించిన భక్తులు ములుగు భాస్కర్ వీణ దంపతులు జూలకంటి ఉపేందర్ మమతా దంపతులు ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎరగను గురవయ్య ధర్మకర్తలు గంధం అంజయ్య తిరుప శెట్టి హరీష్ మేరగా కవిత వేముల నరసింహారావు కోలా కృష్ణ ప్రసాద్ పెనుబల్లి హనుమంతరావు ఆలయ అర్చకులు హరీష్ కుమార్ ఆచార్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు మరియు కొత్త ప్రవీణ్ కుమార్ గుప్త కురవి సురభి సైదులు సైదేశ్వర్ రావు సత్యనారాయణ వీరస్వామి వెంకన్న రమాదేవి అనసూయమ్మ పుష్ప సత్యవతి పద్మావతి ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి మంత్రి దామోదర్ రాజనర్సింహ





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 05(నిజం చెపుతాం)

నారాయణఖేడ్ నియోజకవర్గం

సిర్గాపూర్ మండల కేంద్ర పరిధిలోని నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం 156.00 లక్షలతో నిర్మించి శుక్రవారం రోజు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ సురేష్ కుమార్ శేట్కర్,నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, సబ్ కలెక్టర్ ఉమ హారతి

అనంతరం వారు మాట్లాడుతూ

గత పది సంవత్సరాల కాలం నుండి వైద్య వ్యవస్థను మొత్తం భ్రష్టు పట్టించిన చరిత్ర గత బిఆర్ఎస్ ప్రభుత్వానిది కాని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రభుత్వం ఒక్కొక్కటిగా అన్ని అభివృద్ధి పనులనుచేస్తున్నాము మంత్రి అన్నారు.

నారాయణఖేడ్ ప్రాంతానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలే కాకుండా కర్ణాటక మహారాష్ట్ర నుండి కూడా అనేకమంది ప్రజలు ఇక్కడికి వచ్చి వైద్యం అందించుకుంటారని కావున ఇక్కడ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉండేటట్టు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వాసుపత్రికి ఎక్కువగా పేద ప్రజలు వైద్యం కోసం వస్తారని వారికి సరైన వైద్యం అందించి వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు వాటిని పరిష్కరించేందుకు వైద్యులు వారికి సహాయం చేయాలని మంత్రి సూచించారు

అనంతరం మంత్రి సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా వైద్యాధికారులు, మండల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు సిర్గాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దయగల దయాకర్ అన్నకు అరుదైన గౌరవం.



పాలేరు, సెప్టెంబర్ 05 ( నిజం చెపుతాం న్యూస్) పొంగులేటి శీనన్న రాజకీయ ప్రస్తావనంలో దయాకర్ రెడ్డి ప్రస్తావన ఎవరికి తెలియనిది కాదు. జిల్లాలో ఒక్కడిగా ఒంటరిగా రాజకీయ అడుగులు మొదలెట్టిన నాటి నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అఖండమైన కార్యకర్తల ఆత్మీయత మొదలు శీనన్న పై కుట్రలు కుతంత్రాలతో ఒంటరిని చేసిన శూన్యం వరకు అన్ని తానే వ్యవహరించిన ఓ శక్తి దయాకర్ అన్న. రాజకీయ ఎత్తుగడలకు పొంగులేటి శీనన్న అభిమానులను ఒక్కొక్కరిని ఒంటరిని చేయాలనుకున్న ప్రతి పన్నాగానికి శీనన్న ఆదేశాల మేరకు అందరికీ అండగా నిలిచింది దయన్న మాత్రమే. అధికార అహంకారంతో మంత్రదండం చేతిలో ఉంది కదా అని పీడియాట్ కేసుల నుండి చిల్లర కేసులు బనాయించిన ప్రతి కక్ష సాధింపుకు ప్రతి చర్యగా శీనన్న దళానికి అధిపతిగా అందరి ఆత్మీయుడిగా శీనన్న అభిమానుల అనుచరుల బాగోగులు చూసుకున్నాడు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాబలం మూట కట్టుకున్న శీనన్నను శూన్యమైన రాజకీయాల్లోకి నెట్టే కుట్ర నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయంలో శీనన్న కలలగన్న ప్రతికలకు రామసేతుగా పనిచేశాడు.శీనన్నకు మంత్రి హోదా వచ్చిన, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ అన్నకు అత్యంత సన్నిహితుడిగా క్యాబినెట్ మంత్రిగా వ్యవహరిస్తున్న ఎటువంటి అవినీతి పనులకు అవకాశం ఇవ్వకుండా శీనన్న ఖమ్మం జిల్లా ప్రజలకు అందించాలనుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకుని వెళ్లడమే అంతిమంగా వ్యవహరించే దయాకర్ అన్నకు ఉమ్మడి జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా సభా వేదిక పై పరిచయం చేసి తనని నమ్ముకున్న వ్యక్తుల గౌరవానికి శీనన్న ఇచ్చే మర్యాదను మరోసారి చాటుకున్నారు.అందరి ఆత్మీయులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ మూల నుండి సాయం కావాలని కోరిన వెంటనే స్పందిస్తూ, పొంగిలేటి శీనన్న సహాయ సహకారాలను అందిస్తున్న దయాకర్ అన్న భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండి. ఉమ్మడి జిల్లా ప్రజలకు సేవలు అందించాలని ఆశిస్తున్నాం.

# శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో ప్రతిష్ఠాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 05(నిజం చెపుతాం) నిజాంపేట్ మండలం రామచందర్ తండా గ్రామంలో శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ప్రారంభోత్సవంలో పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారు మాట్లాడుతూ దైవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది.నేను అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.కార్యక్రమంలో కొండాపూర్ హనుమాన్ ఆశ్రమం శ్రీ శ్రీ సంగ్రం మహారాజ్, శ్రీ శ్రీ దేవీదస్ మహారాజ్ గార్లు ఉన్నారు వారి వెంట మాజీ సర్పంచ్ మున్య నాయక్, వెంకటేశం సెట్,అజయ్, రూప్సింగ్,తదితరులు భక్తులు ఉన్నారు.మంలో మాజీ ఎమ్మెల్యే

# యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

### - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



నేరడిగొండ సెప్టెంబర్ 05,(నిజం చెపుతాం) నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి జన్మదినం సందర్భంగా ఆడే గజేందర్ కేక్ కట్ చేసి సన్మానించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, మాజీ ఎంపీటీసీ అంకతి రవి, సీనియర్ నాయకులు బాలాజీ పటేల్, మాధవ్ పటేల్, కరాడ్ బ్రహ్మానంద్,గంద్రత్ సంతోష్, మాజీ సర్పంచ్ నారాయణ, మురళి గౌడ్, పాల శంకర్, యండి సద్దాం,కపిల్ జాదవ్, తీగల విలాస్, మౌలానా, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05 ( నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా కేంద్రంలోని మండల వనరుల కేంద్రము వద్ద ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని పిఆర్టియు టీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో జిల్లా విద్యశాఖ అధికారి డాక్టర్ ఎం. గోవిందా రాజు పాల్గొన్నారు. వారు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో పి అర్ టి యు యు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సమాజం నుండి ఏదో ఒకటి తీసుకొని ఉన్నత స్థాయికి ఎదుగుతామని అన్నారు సమాజం నుండి తీసుకున్న మనము తిరిగి సమాజానికి ఇవ్వాలని గుర్తు చేశారు.దీనిని విద్యార్థులను తయారు చేయడానికి తమ వంతుగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న సమాజంలో ఎన్ని డిజిటల్ పరికరాలు వచ్చినా కేవలం విద్యార్థికి ఉపాధ్యాయుడు మాత్రమే దిక్సూచి అని అన్నారు.ఉపాధ్యాయుని మించిన ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానము విద్యార్థులను సర్వతోముఖఅభివృద్ధిని చేయలేవని కావున ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారిని మరియు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన కే సత్యనారాయణ వై నారాయణరెడ్డి కే మహేష్ కుమార్లను సన్మానించారు ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ నారాయణపేట మండల అధ్యక్షులు ఎం రఘువీర్ ప్రధాన కార్యదర్శి ఎం జనార్ధన్ పట్టణ ప్రధాన కార్యదర్శి జహీరోద్దీన్ దామరగిద్ద మండల ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్ , భాను ప్రకాష్ పాల్గొన్నారు

# తెలంగాణ ఆడబిడ్డలకు రేవంతన్న కానుకగా ఇందిరమ్మ చీరలు పంపిణీ..




పాలేరు, సెప్టెంబర్ 05 ( నిజం చెపుతాం న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళకు రెండు ఇందిరమ్మ చీరలు అందించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం.గత ప్రభుత్వంలా నాసిరకం చీరలు కాకుండా ఒక్కొక్కటి రూ. 800/-లు విలువ గల రెండు నాణ్యమైన చీరలు అందించనున్న ప్రజాప్రభుత్వం.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరల పంపిణీ.ఈ పథకం ద్వారా 6000 మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి,తెలంగాణ చేనేత రంగాన్ని కాపాడుతున్న రేవంతన్న సర్కార్. పండుగ పూట ఆడబిడ్డల కండ్లల్లో సంతోషం నింపుతున్న ప్రజాప్రభుత్వం.

# ఘనముగా డిండి మండలములో మీలాద్ ఉన్ నబి వేడుకలు

డిండి సెప్టెంబర్ 05, నిజంచెపుతాం: డిండి మండల కేంద్రాములో నేడు మహమ్మద్ ప్రవక్త జన్మదినమును(మీలాద్ ఉన్ నబి) పురస్కరించుకొని స్థానిక ముస్లిం మైనారిటి కమిటీ ఆధ్వర్యములు ఘనముగా వేడుకలు నిర్వహించారు మైనారిటి కమిటీ అధ్యక్షులు షేక్ ఉమర్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినము ముస్లింలకు ఇది పెద్ద పండుగ గా ప్రతి సంవత్సరము ఘనముగా నిర్వహిస్తామని తెలిపారు స్థానిక ఖాద్రియ మజీద్ విద్యుత్ అలంకరణ చెయ్యడము మరియు గురువారము రోజు రాత్రి జాగరణ చెయ్యడము, రాత్రి నమాజులు చదవడము జరుగుతది అని శుక్రవారము రోజు ప్రవక్త జన్మదినమును పురస్కరించుకొని అన్నదానం కార్యక్రమము జరుపుతామని తెలిపారు ఇట్టి కార్యక్రమములో మైనారిటి మాజీ అధ్యక్షులు పీర్ మొహమ్మద్, మొహమ్మద్ అబ్దుల్ కలీమ్, అబ్దుల్ ఖాదర్, మొహమ్మద్ రషీద్, మైనారిటి కమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖయ్యుమ్, చాంద్ పాషా, అబ్దుల్ రహీం,



ఇమామ్ నాజూరుల్ హక్, అబ్దుల్ సలీం, అబ్దుల్ రహమాన్, అబుల్లా, జాహంగీర్, ఖదీర్, మహామ్మద్ సీరాజ్,అబ్దుల్ సలాం, అబ్దుల్ రజాఖ్, మైనొద్దీన్, మైనారిటి యూత్ మాజీ అధ్యక్షులు అబ్దుల్ ఖయ్యుమ్, సోహెల్, అవేజ్, సద్దాం, గఫూర్, ఉమర్, మొయిన్, మెహరాజ్, తున్ను, బాసీద్, రహమతుల్లాహ్, మహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ప్రారంభం

ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం) లింగరాజుపల్లి గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో" లైఫ్ వాలంటరీ బ్లడ్ సెంటర్" హైదరాబాద్ వారిచే రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి రక్త దానం శిబిరం ప్రారంభించడం జరిగింది యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేయడం జరిగింది అనంతరం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి దగ్గర కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కావటి స్వామి అంబోజు ఆంజనేయులు,సంపత్, సంతోష్ రెడ్డి, ఎర్ర శ్రీకాంత్ రెడ్డి ఇంజమూరి శ్రీకాంత్,కావటి నరేష్,



అంబోజు నరేష్,సురేష్,హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మాదాపూర్ లో కుమ్మరసంఘం కమిటీ ఎన్నిక



తుర్కపల్లి, సెప్టెంబర్ 05(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు.తుర్కపల్లి మండల కుమ్మర సంఘం అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య, ఆలేరు నియోజకవర్గం కోకన్వీనర్ దేవరుప్పల మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీలో మాదాపూర్ గ్రామ కుమ్మర సంఘం అధ్యక్షునిగా ఇంద్రపాల కృష్ణను కమిటీ సభ్యులు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా రుద్రారం బాలయ్య, అన్నారం శంకరయ్య, రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా అన్నారం రాజు, సహాయ కార్యదర్శిగా ఇంద్రపాల శ్రీను, ఇంద్రపాల కుమార్, కోశాధికారి ఇంద్రపాల శ్రవణ్, మాదాపూర్ యూత్ అధ్యక్షులుగా రేణిగుంట భాస్కర్, ఉపాధ్యక్షులు అన్నారం మహేష్,ప్రధాన కార్యదర్శిగా రుద్రారం సురేష్, కోశాధికారి అన్నారం కోటి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ కుమ్మర సంఘం గౌరవ అధ్యక్షులు ఇంద్రపాల బాల నరసింహ, శంకరయ్య, గోవర్ధన్, మండల ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్, నాగాయపల్లి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యములో అన్నదాన కార్యక్రమము





డిండి సెప్టెంబర్ 05, నిజంచెపుతాం : డిండి మండల కేంద్రంలో బస్టాండ్ ఎదురుగా గల శ్రీరామ్ నగర్ కాలనీలో నేడు శ్రీ రామ్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యములో మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్న ప్రసాద కార్యక్రమాన్ని డిండి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ సిహెచ్ బాలకృష్ణ గారు విచ్చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆలంపల్లి లక్ష్మీనారాయణ ఏ టీ కృష్ణ. రవిశంకర్, గడ్డమీది సాయి. కాసుల వెంకటేష్ చారి. నెల్లూజు రజనీకాంత్. నెమ్మూరి . రాఘవేంద్ర. సాయి. ప్రవీణ్ రెడ్డి. ప్రశాంత్ రెడ్డి. ప్రదీప్ రెడ్డి. రాఖీ గౌడ్. బన్నీ. వరుణ్. సాయి తదితరులు పాల్గొన్నారు

# ములుగులో అధికారుల నిర్లక్ష్యంతోనే నిన్న మున్సిపల్ కార్మికుని మృతి...

తొర్రూరు సెప్టెంబర్ 05(నిజం చెప్పుతాం) జిల్లా కేంద్రమైన ములుగులో మున్సిపల్ కార్మికుడు మైద%శీ% మహేష్ మృతికి అధికారులే వహించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆరోపించారు. మైదం మహేష్ మృతిపై నేడు తొర్రూరు మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులతో నిరసన తెలియజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ ములుగు లోని మాధవరావు పల్లెకు చెందిన మైద%శీ% మహేష్ గతంలో గ్రామపంచాయతీ కార్మికుడిగా కొనసాగినప్పుడు మూడు నెలల వేతనం బకాయి ఉందని దాని చెల్లించమని అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన కనీసం పట్టించుకోలేదన్నారు. తన తోటి కార్మికులైన 109 మందికి వేతనాలు అందించి మహేష్ కు అందించని కారణంగా అప్పులోల్ల వేధింపులు కుటుంబ సభ్యుల అనారోగ్యానికి చికిత్స కోసం డబ్బులు లేకపోవడం,సంబంధిత అధికారులను పలుమార్లు వేడుకున్న వాళ్లు దయ లేని వాళ్ళుగా మారి మాట్లాడటంతో మహేష్ తీవ్ర మనస్థాపం గురయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యకు పురికొలిపిన పరిస్థితులకు కారణమైన సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కార్మికులపై చిన్నచూపు చూస్తున్న అధికారులను చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రవి డిమాండ్ చేసారు. మైద%శీ% మహేష్ కుటుంబానికి నష్టపరిహారం కోటి రూపాయలకు పెంచాలని, పిల్లలకి మెరుగైన విద్య అందించాలని, తన భార్యకు మున్సిపాలిటీలో ఉ



ద్యోగం ఇవ్వాలని కోరారు. ఒక రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లో అధికారుల అలసత్వం బాధ్యతారహిత్యంతో ఒక అమాయక, నిరుపేద దళిత కార్మికుడి నిండు ప్రాణం కోల్పోవటమే కాకుండా కుటుంబ పెద్దను కోల్పోయి ఆ కుటుంబం రోడ్డున పడిందని అన్నారు.మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతంగా సంబంధిత శాఖ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని రవి కోరారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరవపల్లి వెంకన్న, అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి, బి సోమయ్య వెంకట రామ నరసయ్య శ్రీరాములు ప్రశాంత్ శ్రీకాంత్ నవీన్ ఎలేంద్ర స్వరూప యాకమ్మ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

జడ్చర్ల సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం) పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ నివాసంలో శుక్రవారం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఘనంగా పూలు శాలువా కప్పి సన్మానించారు,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం మాట్లాడుతూ సమాజంలో విలేకరు పాత్ర కీలకమని ప్రజలకు నాయకులకు మధ్యన వారధిగా నిలిచేది పాత్రికేయులు అని అన్నారు, ప్రజ సమస్యలు కూడా పరిష్కారానికి కృషి చేస్తున్న సేవకులు పాత్రికేయులు అని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు,ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్ల కృష్ణ , ప్రధాన కార్యదర్శి సుల్తాన్, ఉపాధ్యక్షుడు శేఖర్, జాయింట్ సెక్రటరీ మల్లేష్ , కోశాధికారి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు





# బీజేపీ ఆధ్వర్యంలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

తొర్రూరు సెప్టెంబర్ 05 (నిజం చెప్పుతాం) బీజేపీ తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు ఆధ్వర్యంలో పేదలు, మధ్యతరగతి మరియు రైతులకు మేలు చేకూర్చే విధంగా జీఎస్టీ స్లాబ్ లు తగ్గించి ఊరట కలిగించిన ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది.తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలు వాడే తొంబై శాతం వస్తువుల పై, నిత్యావసరాల పై పన్నులు తగ్గించడం స్వాతంత్ర్య భారత చరిత్రలో ఇదే తొలిసారి అని ఆ ఘనత ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కుతుంది అని తెలిపారు.జీఎస్టీ 28,18,12,5 శాతం స్లాబులను రద్దు చేసి వాటి స్థానంలో రెండే రెండు స్లాబులను ప్రవేశ పెట్టి సామాన్య ప్రజలకు ఊరట కలిగించే విధంగా సంస్కరణలు అమలు చేయడం జరిగింది అని తెలిపారు.మోడీ గారు తీసుకొచ్చిన ఈ సంస్కరణల వల్ల విద్యార్థులు, రైతులు, అన్ని వర్గాలకు మేలు చేకూరుతుందని, నెక్స్ట్ జన్ జీఎస్టీ తో మోదీ పేదల పక్షపాతి అని మరోసారి



నిరూపితమైనదని , వివిధ రకాల పన్నులతో ప్రజల రక్తాన్ని జలగాల్లా పీల్చి పిప్పి చేసిన కాంగ్రెస్ పార్టీ కీ మోడీని విమర్శించే అర్హత లేదని ఎద్దేవా చేశారు.ఈకార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గుండా సురేష్, బూత్ కమిటీ అధ్యక్షులు సిరిపాటి విశాల్, కిన్నెర రాజ్ కుమార్,ఊర శివ,పురాణ మహేష్,గంధం యాకయ్య,గంధం భాధల్,గంధం శ్రీరాములు, కిన్నెర సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం వెంటనే యూరియా కొరాతనూ తీర్చాలి

**- సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అల్వాల వీరయ్య డిమాండ్**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 05 నిజం న్యూస్: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్థానిక ప్రజా సంఘాల భవనంలో విలేకరుల సమావేశంలో కామ్రేడ్ వీరయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి ఈ సంవత్సరం ఖరీఫ్ కాలానికి దాదాపు 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, కేంద్రం కేవలం ఇప్పటివరకు 5:20 లక్షల మెట్రిక్ యూరియా మాత్రమే సరఫరా చేసిందని వివరించారు, తెలంగాణ రాష్ట్రంలో యూరియా విషయంలో ప్రతి జిల్లా, మండల కేంద్రళ్లో రైతన్నలు పడిగాపులు కాస్తూ ఎదురుచూస్తున్న యూరియా దొరకడం లేదని వివరించారు, రైతన్నలు అర్ధాకలీ తో పిఎసిఎస్ లా దగ్గర రాత్రి 4:30 గంటల నుండి క్యూ లైన్ లో ఉంటున్నారని వివరించారు యూరియా విషయంలో ఉదాహరణకి గత ఐదు రోజుల కింద మరిపెడ కేంద్రంలోని, వేల మందితో ధర్నా నిర్వహించామని, తెలిపారు, కేంద్రం ఇప్పటికైనా తక్షణమే స్పందించి యూరియా సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు, రాష్ట్రంలో రైతన్నలు పిఎసిఎస్ కేంద్రాల వద్ద మరియు ఎరువుల దుకాణాల వద్ద నైటు,పగులు పడిగా పలు కాస్తున్నారని తెలియజేశారు, యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చొరవ మరింత పెరగాలని చెప్పారు, రాష్ట్ర ప్రభుత్వం కేవలం కేంద్రం



ఇవ్వడం లేదనే సాకుతో వాళ్ల మీద వదిలేస్తున్నారు తప్ప, గట్టి ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు, మన రాష్ట్రంలో వరి ,పత్తి లక్షల హెక్టార్లలాల్లో సాగు అవుతుందని తెలంగాణ రాష్ట్రం దేశంలోనే వరి పండించడంలో మొదటి స్థానంలో ఉందని తెలియజేశారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి యూరియానూ వెంటనే సరఫరా డిమాండ్ చేశారు లేకుంటే రాష్ట్రంలో యూరియా ఉద్యమం తప్పదని మరొకసారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న మండల కమిటీ సభ్యులు బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన ముదిరాజ్ కుల బంధువులు..

జడ్చర్ల సెప్టెంబర్5, (నిజం చెపుతాం) మున్సిపల్ పట్టణ పరిధి ముదిరాజ్ వినాయక చవితి ఉత్సవాల కమిటీ 25 వ వార్షికోత్సవం సందర్భంగా జడ్చర్ల పట్టణ లో గణేష్ నవరాత్రి పూజల అనంతరం నేడు నిమర్జనానికి తరలివస్తున్న గణనాధులకు స్వాగతం పకుతుతు జడ్చర్ల పట్టణ అంబేద్కర్ కూడలిలో ముదిరాజ్ సంఘం తరుపున అన్నప్రసాద కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహిళా సంఘం అధ్యక్షురాలు దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ముదిరాజ్ , పట్టణ వినాయక ఉత్సవాల కమిటీ అధ్యక్షులు కావలి నరసింహ ముదిరాజ్ ( టైగర్ ) , కార్యదర్శి గడ్డి పాండు ముదిరాజ్ , కౌన్సిలర్ శ్రీశైలమ్మ ముదిరాజ్ , రేణుక ముదిరాజ్ , కోళ్ల కృష్ణయ్య ముదిరాజ్, రామ్ శ్రీనివాస్ ముదిరాజ్ , పట్టణ తదితర ముదిరాజ్ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనీ ప్రారంభించారు.



# జనంపల్లి అనిరుధ్ రెడ్డి కృషితో మరో మైలురాయికి చేరిన బాదేపల్లి రైతు వ్యవసాయ మార్కెట్

జడ్చర్ల సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం) రైతులకు మేలు చేయాలి అనే సంకల్పంతో పనిచేస్తున్న జనంపల్లి అనిరుద్ రెడ్డి పనితీరు కు నిదర్శనంరైతు బాగుంటేనే అందరూ బాగుంటారని ముందు చూపుతో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశం మేరకు బాదేపల్లి జాతీయ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఆటోమేటిక్ గ్రీన్ డ్రయ్యర్ మిషిన్ ట్రయల్ రన్ చేయడం జరిగింది. ఈ ఆటోమేటిక్ గ్రీన్ డ్రయర్ మిషిన్ యొక్క పనితీరు ఏమిటంటె రైతులు మార్కెట్కు తీసుకొచ్చిన వడ్లు తడిగా ఉంటే అలాంటి వడ్లక రేట్ రాక రైతులు వడ్లను తక్కువ రేటుకు వడ్లు అమ్ముకుంటున్నారు. అలాంటప్పుడు రైతులకు నష్టం జరుగుతుంది. రైతుల కష్టపడి పండించిన పంట తక్కువ రేటుకి అమ్ముకోకుండా రైతులు



మార్కెట్కు తీసుకొచ్చిన వడ్లకు మంచి రేటు రావాలని రైతులకు లాభం చేకూరాలి ఉద్దేశంతోటి ఈ గ్రీన్ డ్రైయార్ మిషను వాడుకలోకి తీసుకురావడం జరిగిందిఈ మిషన్ ద్వారా తడిగా ఉన్న పంటను అరగంటలో ఆరబెట్టి తడిగా లేకుండా చేసి మంచి మ్యాచర్ వచ్చి మంచి రేట్ ధర రావడానికి ఏకువ అవకాశం ఉంటుంది. ఈ మిషన్ రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ మిషనరీని అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారుకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల్ రెడ్డి గారు ఏ ఏం సి డైరెక్టర్ ఖాజా పాషా సునీల్ ఖరీదు దార్లు రైతులుపాల్గొనడం జరిగింది.

# టిజిఎన్పిడిసిల్ ఏఈ అసోసియేషన్ కంపెనీ సెక్రటరీగా దిలీప్ కుమార్

తొర్రూరు సెప్టెంబర్ 05 (నిజం చెప్పుతాం) మహబూబాద్ జిల్లా తొర్రూర్ ప్రాంతానికి చెందిన మడిపెద్ది దిలీప్ కుమార్ పీజీ ఎన్పీడీసీఎల్ ఏఈ అసోసియేషన్ కంపెనీ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈనెల రెండవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నాలుగు కంపెనీల ఎన్నికలు జరగగా శుక్రవారం ప్రకటించిన ఎన్నికల ఫలితాలలో టీజీడీసీఎల్ కంపెనీ సెక్రటరీగా



మడిపెద్ది దిలీప్ కుమార్ విజయం సాధించారు ఇతను ప్రస్తుతం గొర్రెకుంట ఏఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా నవీన్ జగిత్యాల ఏఈగా,జాయింట్ సెక్రటరీగా సిహెచ్.నవీన్ నయీమ్ నగర్ ఏఈగా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారు.సమస్యలపై పరిష్కారం పై దృష్టి సాధిస్తామని అన్నారు.తమపై నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.అధికారులు,పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నర్సంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నర్సంపేట 05 సెప్టెంబర్ 2025(నిజం చెపుతాం న్యూస్): నర్సంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, చదువుకున్న విద్యార్థులకు, చదవలేని వారి మధ్య వ్యత్యాసాన్ని ఒక స్కిట్స్ చేసి చూపెట్టారు. ఉపాధ్యాయ బృందం అందరు విద్యార్థులకు సందేశాలు, సూచనలు ఇచ్చారు. తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయులకు సన్మానించారు.అందుకు సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ చలపతి మాట్లాడుతూ తల్లి, తండ్రి తర్వాతి స్థానం గురువులకు నియమించడం చాలా అరుదైన గౌరవం ఈ గౌరవం డా. సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్బంగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా వాయిస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి ,ఉమామహేశ్వర్ ,సమ్మ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# 28 సంవత్సరాల తర్వాత గురుపూజోత్సవం జరిపిన పూర్వ విద్యార్థులు

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 05 నిజం న్యూస్: స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ రాఘవ విద్యానికేతన్ హై స్కూల్ మరిపెడ బంగ్లా లో 1996-97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈరోజు సెప్టెంబర్ 5 గురుపూజోత్సవ కార్యక్రమంలో 28 సంవత్సరాల తర్వాత గురువులను ఘనంగా సన్మానించారు వివిధ ప్రాంతాలలో స్థిరపడిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ ఒకే వేదికగా కలుసుకొని చాలా సంతోషంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు ఆనాటి ఉపాధ్యాయులు విద్యార్థులు కలుసుకొని గతకాల స్మృతులను గుర్తుకు తెచ్చుకొని ఆనందంలో మునిగిపోయారు విద్యార్థుల యొక్క ఈ గురుభక్తిని మెచ్చుకొని వీరు భావితరాలకు ఆదర్శంగా ఉండాలని ఈ బ్యాచ్ వారు ప్రతి సంవత్సరము మరిపెడ బంగ్లా లోని ఏదో ఒక సామాజిక కార్యక్రమంలో పాల్గొంటున్నారని గుర్తు చేసుకున్నారు మానవసేవయే మాధవసేవ కావున మీరు ప్రతి సంవత్సరము ఏదో ఒక కార్యక్రమం చేయాలని ఆకాంక్షించారు వారు వారి కుటుంబాలుక్షేమంగా ఉండాలని దీవించారు ఈ కార్యక్రమంలో



పాఠశాల కరస్పాండెంట్ కుదురుపాక అబ్బయ్య మరియు ఉపాధ్యాయులు కత్తి నాగన్న సిహెచ్ కోటిరెడ్డి నరేందర్ కుదురుపాక రాజేందర్ రేపాల యాదయ్య నాళ్ల వెంకటేశ్వర్లు వెంకోబా మరియు సాయి సందీపనీ కళాశాలల కరస్పాండెంట్ రాచకొండ రామచంద్రయ్యలు మరియు ఆనాటివిద్యార్థులు చలమల్ల సతీష్ రెడ్డి,రత్నం భాస్కర్, తుత్కు ఉపేందర్ , అందరూ విద్యార్థులు పాల్గొని వారి ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేశారు

# 2 వేలరూపాయలకు,రికార్డ్ స్థాయిలో..లడ్డూ వేలం

రామగుండం సెప్టెంబర్ 5, (నిజం న్యూస్) గోదావరిఖని మల్లికార్జున్ నగర్ లో.. విగ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా..వేలం పాటల్లో అల్లం రాయమల్లు రాజేశ్వరి దంపతులు లడ్డుని,42వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు.స్వామివారి కలశంను భూపతి రాజయ్య స్వరూపాదంపతులు 25 వేల రూపాయ లకుకైవసం చేసుకున్నారు.బిరుదు సతీష్ లక్ష్మీ దంపతులు స్వామివారి సన్నిధిలోని లక్ష్మీ ఫోటో మరియు పట్టుచీరను 23 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. గోదావరిఖని ప్రాంతంలో ఇట్టివేలం పాటలు రికార్డ్ స్థాయిలో..ప్రభంజనం సృష్టించాయి.

# పర్మిషన్ లేని బిల్డింగ్ పట్టించుకోని కమిషనర్



జడ్చర్ల సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం) మున్సిపల్ కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీ ఫేస్ 1 లో అనుమతులు తక్కువ నిర్మాణ పనులు ఎక్కువ అన్నట్లు రియల్ఎస్టేట్,వ్యాపారంగా అక్రమ,నిర్మాణాలుజరుగుతున్నాయి. జడ్చర్ల పట్టణంలోనీ వెంకటేశ్వర కాలనీలో గల పేస్ 1 లో నూతన గృహ నిర్మాణం చేస్తున్న ఇంటికి పర్మిషన్ తక్కువ నిర్మాణం ఎక్కువ చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపించడంతో ఇంటి యజమాని హనుమంతు రెడ్డి నీ మీడియా ప్రతినిధులు చరవాణి ద్వారా వివరణ కోరగా తను 200 పైచిలుకు చదరపు గజాల భూమి లో నూతన గృహ నిర్మాణం చేస్తున్నానని అన్నారు. నిర్మాణానికి సంబంధించిన పర్మిషన్ గురించి అడగగా తను జి ప్లస్ త్రీ అంతస్తుల భవనం



నిర్మిస్తున్నాను కానీ అందులో ఒక అంతస్థకు పర్మిషన్ లేదని అవసరమైతే చూద్దామని నిర్మిస్తున్నానని తెలియజేయడం జరిగింది. ఈ నిర్మాణం పై మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డిని వివరణ కోరగా దానికి ఆయన స్పందిస్తూ తమకు ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేదని నిర్లక్ష్య సమాధానం ఇచ్చారు.

# వివిధ విభాగాల అధికారులకు,సిబ్బందికి, కృతజ్ఞతలు తెలిపిన అదనపు కలెక్టర్

రామగుండం సెప్టెంబర్ 5, (నిజం న్యూస్) 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా..గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేయడంలో సహకరించిన వివిధ విభాగాల అధికారులకు,సిబ్బందికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ కృతజ్ఞతలు తెలిపారు.కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా.. మెప్మా విభాగం నుండి ఇందిర మహిళా శక్తి యూనిట్ లను ప్రోత్సహించడానికి అదర్శ స్లమ్ సమాఖ్య లో క్యాటరింగ్ సేవలు అందిస్తున్న దుర్గా మాత మహిళా స్వశక్తి సంఘం ద్వారా..వినాయక నిమజ్జన విధులు నిర్వహించిన పోలీస్,మునిసిపల్,ఇతర విభాగాల సిబ్బందికి



మధ్యాహ్నం 700 మందికి సాయంత్రం 1200 మందికి రెండు పూటలా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో.. భోజనాలు ఏర్పాటు చేయించారు.

# ఘనంగా వినాయక శోభాయాత్ర

ఏటూరు నాగారం సెప్టెంబర్ 5(నిజం న్యూస్)ఏటూరునాగారంలో గణేశుడి శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. రామాలయం, శివాలయం, సాయిబాబా, కన్యకాపరమేశ్వరి, అలయాలతో పాటు ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో తరలిస్తున్నారు. 9 రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించిన గణనాథుడిని ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళుతున్నారు. ఇందులో భాగంగా మహిళలు, చిన్నారుల ఆటపాటలు ఎంతగానో అలరిస్తున్నాయి.ఏటూరు నాగారంలోని ముళ్లకట్ట గోదావరి ప్రాంతంలో ఏటూరు నాగారం మండలంలోని విగ్రహాలు నిమజ్జనానికి ఏర్పాటు చేశారు పోలీసులు ఎటువంటి ఆటంకాలు గురి కాకుండా ప్రతి చోట పోలీసులు వారి సిబ్బందినీ ఏర్పాటు చేశారు మధ్యాహ్నం మూడు గంటల నుండి రాత్రి వరకు నిమర్జనాలు జరుగుతాయి కావున ఏటూరు నాగారం సిఐ సిబ్బందితో ఇటువంటి ఆటంకాలు జరగకుండా ఏర్పాటు పూర్తి చేశారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**- కేసు నమోదు: మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**


మహబూబాబాద్, క్రైమ్ రిపోర్టర్,సెప్టెంబర్, 05 (నిజాం న్యూస్ )టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి కథనం మేరకు....కురవి మండలం తాట్యా తండకు చెందిన భూక్య రాంబాబు, %బా/శీ% కిషన్, వయసు: 28 సం,,లు అనే యువకుడు కారు డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు, నిన్న అనగా తేది: 04-09-2025 ఉదయం డ్యూటీ కి వెళ్తున్నానని ఇంట్లో వాళ్ళకు చెప్పి మృతుని యొక్క పెద్ద బావ కారు తీసుకొని వెళ్ళినాడు, రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. ఈరోజు ఉదయము గాయత్రి గుట్టదగ్గరలోని కంకరమిల్ తండ దగ్గర ఒక కారులో చనిపోయి ఉన్నాడని వారి సమీప బంధువు ఫోన్ ద్వారా మృతుని తండ్రికి తెలియపర్చగా వాళ్ళు వెంటనే వచ్చి చూడగా తన యొక్క కుమారుడు



కారు లో అనుమానాస్పదంగా మరణించి ఉన్నాడని మృతుని తండ్రి భూక్య కిషన్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించామని సీఐ తెలిపరచినారు.

# సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ అవార్డు

అదిలాబాద్ సెప్టెంబర్ 05,(నిజం చెబుతాం) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హిందీ జూనియర్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న చోపాడే సూరజ్ శుక్రవారం రాష్ట్ర ఉత్తమ లెక్చరర్ గా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా మథుర లబాన సమాజానికి ఎంతో గర్వకారణమని, వారిని చూసి తాము ఎంతో గర్విస్తున్నామని, ఈ సందర్భంగా వారికి సమస్త సమాజం తరపున హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని మథుర లబాన సమాజ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సాబ్లే అమర్ సింగ్ తెలిపారు.



# గరిడేపల్లిలో గణనాథుని శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు

గరిడేపల్లి సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండల కేంద్రంలోని ఊర బావి రైస్ మిల్లు వద్ద నెలకొల్పినటువంటి విగ్నేశ్వరుని నవరాత్రులు పురస్కరించుకొని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి లడ్డు లక్కీ డ్రా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ముందు పూజలు అందుకున్న లడ్డును దక్కించుకోవడం నాకు చాలా పుణ్యం అని ఆ లడ్డును త్రిపురం లక్ష్మారెడ్డి కూతురు విజిత రెడ్డి దక్కించుకోవడం జరిగింది. లడ్డూను అదృష్టం పరీక్షించుకునే రూపంలో లక్కీ డ్రా లో గెలుపొందిన వారు బాధలు కష్టాలు ఎన్నున్నా కోరుకున్న అవన్నీ నెరవేరుతాయి అని భావించి అలాగే విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని అన్నారు. కైవసం చేసుకున్నారు. శుక్రవారం ఉదయం 11గంటలకు విగ్నేశ్వరుని శోభ యాత్రకు బయలుదేరగా ఈ శోభాయాత్రలో మహిళ భక్తులు అందరూ కలిసి ఒకే రంగు కల చీరలు కట్టి



మహిళలు పనులన్నీ పక్కకు పెట్టి ఈ గణనాధుని శోభాయాత్రకు కలిసికట్టుగా కదిలి అలరించారు. యూత్ కోలాటాలతో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గరిడేపల్లి భక్తులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ప్రాంతాలని పరిశీలించిన సీఐ చరమంద రాజు

పాలక వీడు సెప్టెంబర్ 5 నిజం చెపుతాం న్యూస్ శనివారం నాడు జరగనున్న గణేష్ నిమర్జనం సందర్భంగా పాలక వీడు మండలంలోని మహంకాళి గూడెం వద్ద ఉన్న కృష్ణా నది పరివాహ ప్రాంతాన్ని హుజూర్నగర్ సిఐ చరమందరాజు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనానికి అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు భక్తులు ఇలాంటి మాదకద్రవ్యాలు తీసుకోకుండా శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో గణేశుని ఊరేగింపు నిర్వహించుకుని వచ్చిన అందరికీ తీర్థప్రసాదాలు అందించి ఎలాంటి ప్రమాదాలకు లోను కాకుండా క్షేమంగా ఎవరి గ్రామాలకు వాళ్లు చేరుకోవాలని ఆయన సూచించారు ఇక్కడ స్థానిక ఎస్సైతో పాటు ఇతర సిబ్బంది బందోబస్తులో ఉంటారని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను దగ్గరుండి సిబ్బంది చూసుకుంటారని ఆయన తెలిపారు ముఖ్యంగా నిర్వాహకులు ఇలాంటి డీజే శబ్దాలు ఉపయోగించరాదని యువత క్రమశిక్షణతో మెలగాలని ప్రతి గణేష్ విగ్రహం నిమజ్జనం



అయ్యేంతవరకు సంయమనం పాటించాలని ఆయా గ్రామాల్లో ఏమైనా రాజకీయపరమైన విభేదాలు ఉంటే పక్కన పెట్టుకొని కేవలం దైవభక్తి ని ప్రదర్శిస్తూ స్నేహ భావంతో సామరస్యంగా గణేషు నిమజ్జనంలో పాల్గొని పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఏవైనా అవాంఛనీయ సంఘటన జరిగితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు

# నవయుగ యూత్ అసోసియేషన్‌లో పాలుగోన్న మారబోయిన రవి యాదవ్.

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో లోని గోపినగర్ లో నవయుగ యూత్ అసోసియేషన్ వాళ్ల ముఖ్యఅతిధి గా మారబోయిన రవి యాదవ్ విచ్చేశారు. బుధవారం రోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్ మరియు నవయుగ యూత్ సభ్యులు పాలుగోన్ని ప్రత్యేక పూజల లో నిర్వహించారు. నవయుగ యూత్ సభ్యులు మారబోయిన రవి యాదవ్ ని శాలువాలతో సత్కరించి స్వామి వారి ఆశీస్సులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, మల్లేష్ ముదిరాజ్,గంగాధర్ గౌడ్, కొండకల శ్రీనివాస్ గౌడ్, నవీన్ గౌడ్, గడ్డం శ్రీనివాస్,మున్నా, కుమార్, శ్రీకాంత్ గౌడ్, నవీన్



ముదిరాజ్,పుట్ట వినయ్, ప్రభాకర్ గౌడ్, రవి,స్వామి,శివాజీ, రాజు, మాజిద్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో గణేష్ మండపాలకు వాహనాలు కేటాయింపు...





గండిపేట్, సెప్టెంబర్ 5 (నిజం చెపుతాం): టోలిచౌకి పశ్చిమ మండల రవాణా శాఖ ఆధ్వర్యంలో గణేష్ మండపాలకు వాహనాలను కేటాయించినట్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్వాన్ కాంసెన్సీ కన్వీనర్ గోపాల సంజయ్ కుమార్ తెలిపారు. మండప నిర్వాహకులకు టాస్కర్ల వాహనాలతో పాటు వివిధ వాహనాలను కేటాయించారు. టోలిచౌకి పశ్చిమ మండల ఆర్టీవో లక్ష్మి, ఎంవిఐ లు రవికుమార్, సింగం శ్రీనివాస్, మహేష్ కుమార్, ఆనంద్ శ్యాం ప్రసాద్, కిరణ్ కుమార్, కృష్ణవేణి, వెంకట సురేష్, తోపాటు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్వాన్ సభ్యులు అరవింద్, శ్రీకాంత్ రెడ్డి, గడ్డి కిరణ్, పటేల్, రవికాంత్, గడ్డి సాయి, రాజేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానా తీర్పును గౌరవించరా?

**- కబ్జాదారులుగా చిత్రీకరించడం అన్యాయం?**
**- మారుతీ నగర్ కాలనీ అసోసియేషన్..**



సోమాజిగూడ, సెప్టెంబర్ 5 (నిజం చెప్తాం): న్యాయస్థానం తీర్పు అందించిన గౌరవించకుండా తాము ప్రభుత్వ ఉద్యోగ పదవి విరమణ అనంతరం కొనుగోలు చేసిన భూమిని కబ్జా చేశారంటూ, కబ్జాదారులతో పోల్చడం సమంజసం కాదని న్యాయస్థానం తీర్పు ప్రకటించిన ప్రభుత్వ రంగ సంస్థలైన హైడ్రా,పోలీసు పహారా మధ్య తవ్వకాలు చేపడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మారుతి నగర్ కాలనీ అసోసియేషన్ సెట్ ఉద్యోగ సంఘ ప్రతినిధులు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత న్యాయస్థానం తీర్పు మేరకు గుట్టల బేగంపేట్ సర్వే నబర్ 12,13 లోని సుమారు 15 ఎకరాల పై చిలుకు స్థలంలో 83 ప్లాట్లు కొనుగోలు చేసిన తమ భూమి అన్ని రకాల ప్రభుత్వ అనుమతులు నిర్మాణ అనుమతులు కూడా పొందిందని అన్నారు.2003లో కొనుగోలు చేసిన ఈ భూమిలో అందరూ పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగాలే ఉన్నారని తమ వయసు పైబడి అనేక రకాల మానసిక శారీరక వ్యాధులతో బాధపడుతున్న తమను మరింత ఇబ్బందులకు గురిచేస్తూ, ఈ ప్లాట్ లలో తవ్వకాలు చేపట్టొద్దని కోర్టు తీర్పు ఉందని వస్తే తమను అక్రమంగా అరెస్టు చేసి కనీసం ఎఫ్ఐఆర్ కూడా బుక్ చేయకుండా సాయంత్రం వరకు కూర్చోబెట్టి రెండు మూడు రోజులుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ భూమిలో ఎటువంటి కార్యకలాపాలు చేయకుండా తక్షణం ప్రభుత్వ రంగ సంస్థలైన హైడ్రా పోలీసు బలగాలు వెళ్లిపోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇదేమిటని కోర్టు తీర్పు పత్రాలు చూపిస్తే తమకు కోర్టు ద్వారానే పత్రాలు వస్తేనే తాము ఇక్కడి నుంచి వెళ్తామని మీరెవరు ఈ ప్రాంతంలోకి రావద్దని అక్రమంగా అరెస్టులు చేస్తున్నట్లు చెప్పారుఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ సాంబశివరావు, రాజేంద్రప్రసాద్, నవీన్, భవాని, సదానందం, కుదూస్ లు పాల్గొన్నారు.

# గణేష్ నిమర్జనోత్సవాలు ఆనందోత్సాల మధ్య జరుపుకోవాలి

**- మహేశ్వరం డిసిపి సునితారెడ్డి...**



మాడ్గుల సెప్టెంబర్ 05(నిజం చెపుతాం):: మండలంలోని గ్రామాలలో గణేష్ నవరాత్రోత్సవాలను మండల ప్రజలంతా కులాలకు అతీతంగా కలిసి మెలిసి జరుపుకోవడం ఆనందదాయకమని మహేశ్వరం డిజిపి సునీత రెడ్డి అన్నారు.అందులో భాగంగా మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామంలో బంకుల్ కాలనీలో ప్రతిష్టించిన వినాయక ఉత్సవమండపాన్ని శుక్రవారం ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, మాడ్గుల సి.ఐ వేణుగోపాల్ రావు,ఎస్.ఐ లు నాగరాజు గౌడ్,రాఘవేందర్ గౌడ్ లు సందర్శించారు.ఈ సందర్భంగా ఉత్సవకమిటి ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం డి.సి.పి మాట్లాడుతూ గ్రామస్థులంతా సోదరభావంతో గణేష్ నవరాత్రోత్సవాలను జరుపుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ.ప్రజా జీవనానికి విఘాతం కలుగకుండ ఉత్సవాలు నిర్వహిస్తున్న ఉత్సాహ కమిటీ సభ్యులకు కె.పి డెవలపర్స్ అధినేత పాండుగౌడ్ ను అభినందించారు.అనంతరం ఉత్సవకమిటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏసిపి రాజు,సి.ఐ వేణుగోపాల్, కె.పి డెవలపర్స్ అధినేత పాండుగౌడ్,ఎస్.ఐ లు నాగరాజుగౌడ్,రాఘవేందర్ గౌడ్,ఉత్సవకమిటి సభ్యులతో కలిసి డిసిపి సునితారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు ఎస్.గణేష్, ఎన్.ప్రశాంత్,కొత్త గౌతం గౌడ్, సి.హెచ్ అరవింద్, ఎస్.శివ, ఎన్.శివ, సి.హెచ్. రాంచరణ్, సి.హెచ్ తరుణ్, గ్రామస్తులు, భక్తులు, పోలీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# చరిత్రలో చిరస్మరణీయుడు సర్వేపల్లి- డాక్టర్ లయన్ జి. వి. రావు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 5..నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థల్లో అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు ఆధ్వర్యంలో శుక్రవారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి జి. వి. రావు, మోడరన్ సిబ్బంది పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత చరిత్రకు సంబంధించిన,చిత్రాలతో కూడిన పుస్తకాన్ని జి. వి. రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ సర్వేపల్లి విగ్రహానికి సాంప్రదాయ రీతిలో నమస్కరించి గురుపూజ నిర్వహించారు. అనంతరం జి.వి. రావు మాట్లాడుతూ..... చరిత్రలో చిరస్మరణీయుడు సర్వేపల్లి అని కొనియాడారు. ఉపాధ్యాయునిగా దేశానికి ఆయన చేసిన సేవలు అమూల్యం అని పేర్కొన్నారు. సర్వేపల్లి ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ ప్రిన్సిపాల్ సి.హెచ్. రాజేష్ మోడరన్ స్టాప్,విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీపీ భవాని



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 2..నిజం చెపుతాం న్యూస్ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయులపాత్ర ఎంతో గణనీయమైనదని రామచంద్రపురం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అంబటి భవాని పేర్కొన్నారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ద్రాక్షారామలో ఆదివారపుపేటకు చెందిన కాలెపు నాగరత్నం కాలెపు నరసింహా రావు దంపతులు బహుకరించిన శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని జిల్లా పరిషత్ ద్రాక్షారామలో టీచర్స్ డే, పాఠశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా. ఆవిష్కరించారు ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యుడు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ...విద్యార్థుల్లో విలువలు పెట్టడానికి మూల కారణం ఉపాధ్యాయులేని పేర్కొన్నారు. ఈ పాఠశాలలో 2002 - 2009 మధ్య చదివిన దాత కుమారులు ఉన్నత స్థాయి లో వున్నారని అడగగానే సుమారు 15,000 రు ఖర్చు తో విగ్రహం ఏర్పాటు చేసినందుకు స్టాఫ్ సెక్రటరీ అరవ విస్సు దాత కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో పూర్వ విద్యార్థులు చేత మరిన్ని సేవా కార్యక్రమాలు చేయిస్తానని తెలిపారు కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీమతి నరాల రాజ్యలక్ష్మి, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, పెన్నాడా బుచ్చిరాజు గేజెటెడ్ ప్రధానోపాధ్యులు పెరిచర్ల శేఖర్ ,ఎస్.ఎం.సి చైర్మన్ కోన నాగ జ్యోతి, కోటిపల్లి అబ్బు, నామ వెంకన్న బాబు,దవులూరి రామకృష్ణ, కర్రా నాగేశ్వర్, ఆని శీను తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు న్యాయవాదిగా ఎన్రోల్మెంట్ పొందిన మాగాపు అమ్మిరాజు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 5..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం మండలం ద్రాక్షారామకి చెందిన ప్రముఖ న్యాయవాది మాగాపు అమ్మిరాజుకి హైకోర్ట్ న్యాయవాదిగా ఎన్రోల్మెంట్ దక్కింది. సుదీర్ఘకాలంగా నియోజకవర్గంలో న్యాయవాదిగా సేవలందజేసిన అమ్మిరాకు అవకాశం దక్కడం పట్ల పలువురు ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు. హైకోర్టు న్యాయవాదిగా మరిన్ని సేవలు అందజేయడానికి కృషి చేస్తానని అమ్మిరాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అన్యాక్రాంతమైన పివిఆర్ హైస్కూల్ క్రీడా ప్రాంగణం కోసం ప్రజల తరపున పోరాటం చేస్తానని స్పష్టం చేసారు.

# శాంతి, ప్రేమ, ఐక్యత, సామరస్యాలను బోధించిన మహ్మద్ ప్రవక్త

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) సెప్టెంబర్ 5 :-యావత్తు మానవాళికి శాంతి, ప్రేమ, ఐక్యత, సామరస్యాలను బోధించిన మహనీయులు మహ్మద్ ప్రవక్త ని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.మహ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని కాకినాడ నగరంలో ముస్లింలు శుక్రవారం ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకను శాంతి ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రమైన నగరంలో జె రామారావుపేట నుంచి ఉదయం 7గంటలకు నుంచి వేలాది మంది ముస్లింలు ఈద్ మిలాద్ నబీ ర్యాలీలతో కల్పనా సెంటర్ వద్దకు చేరుకున్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొని అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు పలు మసీదుల కమిటీల సభ్యులు శాంతి ర్యాలీలు నగరం లో నిర్వహించడం జరిగిందన్నారు.ఇస్లాం శాంతిని బోధిస్తుందని, ముహ్మద్ ప్రవక్త అందించిన శాంతి సందేశం ప్రపంచ మానవాళికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు. జిల్లా కేంద్రమైన నగరంలో జె.రామారావుపేట నుంచి ఉదయం 7 గంటలకు నుంచి వేలాది మంది ముస్లింలు ఈద్ మిలాద్ నబీ ర్యాలీలతో కల్పనా సెంటర్ వద్దకు చేరుకున్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు మీలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడతూ యావత్తు మానవాళికి శాంతి, ప్రేమ, ఐక్యత, సామరస్యాలను బోధించిన మహనీయులు మహ్మద్ ప్రవక్త గారిని, ఇస్లాం శాంతిని బోధిస్తుందని, ముహ్మద్ ప్రవక్త అందించిన శాంతి సందేశం ప్రపంచ మానవాళికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, ముస్లిం నాయకులు ఎండి ఖాన్, ఎం ఏ తాజద్దీన్, ఎస్.కె రహీమ్, ఎండి ఆన్సర్, ఎం ఏ సయిద్, అశ్రీఫ్ అలీ, సయిద్ ఆలీ, అన్వర్, మొహిద్దీన్, మొహమ్మద్, కస్మూర్, పైసల్, జారు, కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న యువరాజా రెడ్డి



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 05 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామదర్శకులు లయన్స్ గొల్లల మామిడాడ శ్రీ సూర్య క్లబ్ కార్యదర్శి లయన్ ద్వారంపూడి యువ రాజారెడ్డి సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజమండ్రి ఆనం కళా కేంద్రం నందు గురుపూజోత్సవంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి,పర్యాటక శాఖ మాత్యులు కందుల దుర్గేష్,ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రశంస పత్రం జ్ఞాపికను అందుకున్నారు.ఈ సందర్భంగా యువ రాజారెడ్డి 2025 -26 సంవత్సరానికి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని అవార్డు వృత్తి పట్ల మరింత బాధ్యతను పెంచిందని అన్నారు యువ రాజారెడ్డిని కలెక్టర్ ప్రశాంతి అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎమ్మెల్సీ సోము వీర్రాజు శాపడైరెక్టర్ మరియు తూర్పుగోదావరి జిల్లా పిడి పి ఈ టి అసోసియేషన్ కార్యవర్గం అనపర్తి జోన్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం బిక్కవోలు మండల విద్యాశాఖ అధికారి ఎస్ టి యు యుటిఎఫ్ పందలపాక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభివృద్ధి కమిటీ సభ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు 316బి జిల్లా లయన్స్ క్లబ్ ప్రతినిధులు గొల్లలమామిడాడ గ్రామస్తులు అభినందించారు.

# శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద రాట ముహూర్తం



తూర్పు గోదావరి జిల్లా (కడియం)సెప్టెంబర్ 5..,నిజం చెపుతాం న్యూస్..రాజమహేంద్రవరం రూరల్ కడియం మం%%డలం మురమండ గ్రామంలో బస్టాండ్ సెంటర్లో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం లో శ్రీదేవి శరన్నవరాత్రులు పురస్కరించుకుని రాటమహోర్తం, సెప్టెంబర్ 5 తేదీ ప్రతిష్టా కార్యక్రమం కోట్ల శ్రీ సూర్యనారాయణ సునీత దంపతుల చే పురోహితులు హనుమంత వజ్జల సూరిబాబు శర్మ పూజా కార్యక్రమం నిర్వహించారుఈసందర్భంగా అర్చకుడు సూరిబాబు శర్మ మాట్లాడుతూ మ్మ వారి వారి ప్రతిష్ట నుండి ఉద్వాసన రోజు వరకు విశేష పూజలు కుంకుమ పూజలు, అభిషేకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామంలో, అమ్మవారి పల్లకీ సేవ, ఊరేగింపు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగింపు నిర్వహిస్తారని, భారీ అన్నసమారాధన ఆలయ ప్రాంగణంలో భక్తుల సహకారంతో ఆలయ కమిటీ నిర్వహిస్తారని తెలిపారు, అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈకార్యక్రమంలో ప్రత్తిపాటి రామారావు చౌదరి,వట్టికూటి జానకి రామయ్య,దేవళ్ళ రామ్మోహన్ రావు, నందమూరి సూరిబాబు, గుణ్ణం సతీష్, చాపా రాంబాబు, భజన వెంకబాబు, ధర్మవరపు శ్రీనివాస్,అయినవల్లి వెంకటేశ్వర్లు, మేకా రామారావు, మొగలపు చిన్న, శ్రీనివాస్, షేక్ మీరాబాయి, కర్రా వీరభద్రరావు, యండమూరి వీర ముత్యాల రావు, మాధవరెడ్డి, బొప్పన లోవరాజు, కోటిపల్లి లక్ష్మణరావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు యర్రంశెట్టి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యూరియా కొరతపై రైతులతో కలిసి సెప్టెంబర్ 9న వైయస్ఆర్సీపీ పోరాటం

**- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి**
**- ఎన్నికల ముందు వాగ్దానాలు %-% తర్వాత మోసాలు**
**- యూరియా సరఫరా లేదు %-% ఇన్సూరెన్స్ సొమ్ములు రాలేదు**
**- వైయస్ జగన్ గారి పిలుపు మేరకు ఈనెల 9వ తేదీన తూర్పుగోదావరి జిల్లా ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేత-అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ**




నిజం న్యూస్ అనపర్తి సెప్టెంబర్ 05తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం రాష్ట్రంలో యూరియా కొరతపై కూటమి ప్రభుత్వ అసమర్థతను నిలదీస్తూ,రైతులతో కలిసి సెప్టెంబర్ 9వ తేదీన నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు కేంద్ర సహాయం లేకుండానే సంవత్సరానికి ₹20,000 ఇస్తానని చెప్పినా,మొదటి ఏడాది రైతు భరోసా ఎగ్గొట్టడంతో,రెండో ఏడాది రైతు భరోసా కింద ఇవ్వాల్సిన ₹40,000లో కేవలం ₹5,000 మాత్రమే ఇచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పంట నష్టం,ఇన్సూరెన్స్ సొమ్ములు, యూరియా ఎరువుల సరఫరా వంటి కీలక అంశాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ పరిస్థితులపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు సెప్టెంబర్ 9వ తేదీ మంగళవారం నాడు తూర్పుగోదావరి జిల్లా ఆర్డీఓ కార్యాలయంలో రైతులతో కలిసి వినతిపత్రం అందజేయనున్నట్టు తెలిపారు.అనపర్తి నియోజకవర్గ రైతులు,రైతు సంఘాలు పాల్గొని, ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 (నిజం చెపుతాం) పెబ్బేరు మండలం మాలపల్లి గ్రామానికి చెందిన గొల్ల విష్ణు గత వారం రోజుల క్రితం మృతి చెందారు.ఈ క్రమంలో శుక్రవారం గ్రామానికి వెళ్లిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.విష్ణు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.గత కొన్ని రోజులుగా కాలేయ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటు మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో సొంత ఇంటి కల సకారమైంది





**- ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు**
**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 (నిజం చెపుతాం)లబ్ధిదారులతో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట ముచ్చట గత 10 సంవత్సరాల నుంచి సొంత ఇంటి నిర్మాణం కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలని, నాయకులు చుట్టూ అధికారుల చుట్టూ సంవత్సరాల పైబడి తిరిగిన ఫలితం లేదని నేడు ఇందిరమ్మ రాజ్యంలో తమ సొంత ఇంటి కల నెరవేరిందని ఇందిరమ్మ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.శుక్రవారం పెబ్బేరు మండలం మాలపల్లి గ్రామా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన వెంకటమ్మ, నీలమ్మల తో ఎమ్మెల్యే మేఘారెడ్డి గారు కాసేపు ముచ్చటించారు.తమ సొంత ఇంటి కల నెరవేర్చినందుకు ఎమ్మెల్యే గారికి కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ -ఉన్ - నబీ వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 (నిజం చెపుతాం)మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే మిలాద్– ఉన్ – నబీ వేడుకల్లో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.వనపర్తి పట్టణం గాంధీ చౌక్ లో గల మహమ్మదీయ మజీదులో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా మత పెద్దలు మిలాద్ – ఉన్ – నబీ ప్రత్యేకతను వివరించారు.మహమ్మద్ ప్రవక్త 1500 జయంతినే తో గొప్పగా జరుపుకుంటామని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనటి కృష్ణయ్య వనపర్తి మార్కెట్ డైరెక్టర్ లతీఫ్, ముస్లిం నాయకులు రఫిక్, మన్సూర్ , ఇర్ఫాన్, అస్లాం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 (నిజం చెపుతాం) గురువారం మధ్య రాత్రి 1గంట సమయంలో పెబ్బేరు మండలం సుచి రెస్టారెంట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వనపర్తి మండలం నాచహల్లి గ్రామానికి చెందిన శివశంకర్ తండ్రి గోవింద్,సాయి తండ్రి శ్రనివాసులు అక్కడికక్కడే మృతిచెందగా ఎనిమిది మందికి గాయాలయ్యాయి.శనివారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు వనపర్తి జిల్లా ఆస్పత్రిలో మృతిచెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు.ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు.వినాయక నిమజ్జన సందర్భంగా నాచహల్లి గ్రామ యువకులు వినాయకుడిని బీచుపల్లి వద్ద కృష్ణా నదిలో నిమజ్జనం చేసి వస్తున్న సందర్భంలో పెబ్బేరు మండలం సుచిదాబ వద్ద వేగంగా వస్తున్న డీసీఎం వాహనం ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడ మృతి చెందగా మరో ఎనిమిది మంది గాయపడ్డా రని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.మరొకరి పరిస్థితి విషమంగా ఉందని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు వివరించారు.ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మృతుల కుటుంబాలకు ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ పరామర్శలో వనపర్తి మండల మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ ప్రముఖ వైద్యుడు పగిడాల శ్రీనివాస్, పట్టణ మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి ఉమల్ల రాములు తదితరులు ఉన్నారు.

# సీబీఐతో కాదు.. ఎఫ్బీఐతో విచారణ చేసినా భయపడం

హైదరాబాద్: ఎస్ఎల్బీసీ పూర్తి చేస్తామని కాంగ్రెస్ నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ కూలి మనుషులు చనిపోతే.. అందులోంచి చనిపోయిన వారి మృతదేహాలను వెలికి తీసే దిక్కు లేదు కానీ ప్రాజెక్టు పూర్తి చేస్తారా..? అని ధ్వజం ఎత్తారు. ఇంత సిగ్గుమాలిన, చేతగాని ప్రభుత్వం ప్రపంచంలో మరెక్కడా ఉండదేమో అని పేర్కొన్నారు. కాళేశ్వరంపై సీబీఐతో కాదు.. ఎఫ్బీఐతో విచారణ చేసినా భయపడమని అన్నారు. విచారణను కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి ఇచ్చి వారి చేతగానితనాన్ని నిరూపించుకున్నారని.. కాళేశ్వరం పేరుతో బీజేపీతో కలిసేందుకు లైన్ క్లియర్ చేసుకుంటున్నారని పేర్కొన్నారు.అసమర్థ ప్రభుత్వం రైతులకు యూరియా అందించలేకపోతుందని, యూరియా కోసం మహిళలు చంటిపిల్లలతో క్యూలైన్లలో అవస్థలు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏ రంగం సక్కగ లేదని.. బీఆర్ఎస్ హయంలో ప్రభుత్వ ఆసుపత్రికి పోవడానికి ఎక్కడెక్కడి నుంచో వచ్చేవాళ్ళు.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే అసలు బయటికి వస్తామో లేదో అనే ఆలోచనలో ప్రజలు ఉన్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను ప్రజలు అడుగుతారని, కొత్త సమస్యలను సృష్టించి.. ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని.. కాంగ్రెస్ నాయకులు పోటీపడి కమీషన్లు దండుకోవడంలో ముందున్నారని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.


# పుట్టు చీర,పుట్టు పంచే కార్యక్రమాలలో పాల్గొన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 05 (నిజం చెపుతాం) ఖిల్లా గణపురం మండల కేంద్రంలో బాదం సరోజా దేవి ఫంక్షన్ హాల్ నందు పోలిశెట్టి ప్రతాప్ పిలుపు మేరకు వారి బావగారైన బయని మోహన్ కుమార్తెల పుట్టు చీర కార్యక్రమంలో మరియు కమాలుద్దీన్పూర్ గ్రామ చెన్నయ్య కుమార్తె పుట్టు చీర కుమారుడి పుట్టు పంచల కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. మాజీ మంత్రి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కే లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ , మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య , మాజీ జడ్పీటిసి సభ్యులు సామ్య నాయక్, మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి, సురేందర్ ,చెరుక గోపాల్, చిన్న ఆంజనేయులు గౌడ్, రాఘవేందర్ రెడ్డి, అంజిరెడ్డి ,రాజారెడ్డి, బాలయ్య, నరసింహులు, పెద్ద ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ముహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయం






**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 05 (నిజం చెపుతాంముహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహమ్మద్ ప్రవక్త 1500 జయంతిని పురస్కరించుకుని సామాజిక కార్యకర్తల బృందం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ నగరం లోని క్రౌన్ ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే గారు ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని దానాలకన్నా రక్తదానం మిన్న అని ఆయన చెప్పారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, లయన్ నటరాజ్, ఇబ్రహీం ఖాద్రి ,తయ్యబ్. అబ్దుల్లా, ఐజాజ్, రియాజ్, మోయిజ్, హకీమ్, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి వల్ల ప్రజలకు సమస్యలు



హైదరాబాద్: తెలంగాణ ఉద్యమంలో రెవెన్యూ శాఖ సిబ్బంది ఉ వ్వెత్తున పాల్గొన్నారని సీఎం రేవంత్ రెడ్డి(అన్నారు. గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర సాధనలో రెవెన్యూ శాఖ సిబ్బంది కీలక పాత్ర పోషించారని.. రాష్ట్ర సాధనలో ఆర్టీసీ, సింగరేణి, విద్యుత్ శాఖ కార్మికులు పాల్గొన్నారని తెలిపారు. ఉద్యమంలో పాల్గొన్న సిబ్బందికి గత సీఎం మేలు చేస్తారని అందరూ ఆశించారన్నారు. భూమికి, తెలంగాణ ప్రజలకు విడదీయరాని అనుబంధం ఉందని.. రాష్ట్రంలోని అన్ని పోరాటాలు భూమి చుట్టూ తిరిగాయని పేర్కొన్నారు. కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, రావి నారాయణ రెడ్డి భూమి కోసమే పోరాడారని సీఎం అన్నారు. భూమికి, తెలంగాణ ప్రజలకు మధ్య ఉన్న బంధం.. తల్లీబిడ్డకు ఉన్న సంబంధం ఉందని.. భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిని తెలంగాణ ప్రజలు తరిమికొట్టారని తెలిపారు.గత ప్రభుత్వం హయంలో సిబ్బంది ఆత్మహత్య చేసుకున్నా పట్టించుకోలేదని.. ప్రజలను దోచుకున్నది రెవెన్యూ ఉద్యోగులే అన్నట్లు గత ప్రభుత్వం చిత్రీకరించిందన్నారు. ధరణి వివరాలు ప్రజలకు తెలియకూడదని వీఆర్వో, వీఆర్ఏలను తొలగించారని.. వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను తొలగించకపోతే వారి దుర్మార్గాలు తెలుస్తాయని భావించారు అని సీఎం తెలిపారు. ఎన్నికల ముందు ఎవరిని పలకరించినా ధరణి సమస్యలు విన్నవించేవారని.. ధరణిని బంగాళాఖాతంలో పడేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చానని అన్నారు. రెవెన్యూశాఖ కావాలని పొంగులేటి అడగలేదు.. వారి సమర్థత గుర్తించి ఇచ్చామని సీఎం పేర్కొన్నారు. ధరణితో పట్టుకున్న దరిద్రాన్ని.. భూభారతితో తొలగించే ప్రయత్నం చేశామని.. గత ప్రభుత్వంలో తహసీల్దార్ ను

# మౌంట్ రష్మోర్ పై తన ముఖం ఉండాలని ట్రంప్ ఉబలాటం...

**- అమెరికాలో మౌంట్ రష్మోర్ ఒక జాతీయ స్మారక చిహ్నం**
**- జార్జ్ వాషింగ్టన్, థామస్ జెఫర్సన్, థియోడర్ రూజ్వెల్ట్, అబ్రహం లింకన్ల ముఖ శిల్పాలు**
**- తన ముఖం ఉన్న ఏఐ వీడియో షేర్ చేసిన ట్రంప్**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన చిరకాల కోరికను మరోసారి బలంగా బయటపెట్టారు. అమెరికా చరిత్రలో నిలిచిపోయిన నలుగురు గొప్ప అధ్యక్షుల ముఖచిత్రాలతో ఉన్న మౌంట్ రష్మోర్పై తన ముఖాన్ని కూడా చూడాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. ఈ మేరకు, ఆ అధ్యక్షుల ముఖాల పక్కనే తన ముఖం ఉన్నట్లుగా రూపొందించిన ఒక ఏఐ వీడియోను ఆయన తాజాగా 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. ఇది ప్రస్తుతం అమెరికాలో కొత్త చర్చకు దారితీసింది.దక్షిణ డకోటాలోని బ్లాక్ హిల్స్లో ఉన్న మౌంట్ రష్మోర్ ఒక జాతీయ స్మారక చిహ్నం. ఇక్కడి భారీ గ్రానైట్ పర్వతంపై అమెరికా జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మాజీ అధ్యక్షులు జార్జ్ వాషింగ్టన్, థామస్ జెఫర్సన్, థియోడర్ రూజ్వెల్ట్, అబ్రహం లింకన్ల 60 అడుగుల ముఖ శిల్పాలు చెక్కారు. ఏటా లక్షలాది మంది పర్యాటకులు దీనిని సందర్శిస్తుంటారు. ఈ దిగ్గజాల సరసన తన శిల్పం కూడా ఉండాలనేది ట్రంప్ కోరిక. ఈ ఏడాది ఫిబ్రవరిలో కాంగ్రెస్ సభ్యురాలు అన్నా పౌలినా లూనా... ట్రంప్ ముఖాన్ని అక్కడ చేర్చాలంటూ ప్రతిపాదన కూడా తీసుకువచ్చారు.అయితే, ట్రంప్ ఆశలకు అధికారులు, నిపుణులు బ్రేకులు వేస్తున్నారు. ఆ పర్వతంపై ఐదో ముఖాన్ని చెక్కడం ఆచరణ సాధ్యం కాదని స్పష్టం చేస్తున్నారు. మౌంట్ రష్మోర్ నిర్వహణ చూసే నేషనల్ పార్క్ సర్వీస్ కూడా ఇదే విషయాన్ని తేల్చి చెప్పింది. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం, ఆ పర్వతంపై కొత్తగా శిల్పాన్ని చెక్కేందుకు సురక్షితమైన, స్థిరమైన ప్రదేశం లేదని అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న శిల్పాల కారణంగా పర్వతంపై మరిన్ని చెక్కడాలు ప్రమాదకరమని వారు విశ్లేషిస్తున్నారు.